PRABHATA SURYA
ప్రభాత సూర్య
తెలుగు దిన పత్రిక
www.suryaa.news
వేల రూ.5/ - పేజీలు : 8 ఆదివారం 24 ఆగస్టు 2025 సంపుటి: 01, సంచిక : 80
PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD

### సౌత్ ఇండియన్ బ్యాంక్ నుంచి 'ఎస్ఐబీ గోల్డ్ ఎక్స్‌ప్రెస్' ప్రారంభం

ప్రైవేట్ రంగ బ్యాంకు అయిన సౌత్ ఇండియన్ బ్యాంక్, వినియోగదారుల కోసం సరికొత్త గోల్డ్ లోన్ పథకాన్ని అందుబాటులోకి తెచ్చింది. 'ఎస్ఐబీ గోల్డ్ ఎక్స్‌ప్రెస్' పేరుతో ఈ రుణ పథకాన్ని శుక్రవారం ప్రారంభించినట్లు బ్యాంకు ఒక ప్రకటనలో తెలిపింది. ఈ స్కీమ్ ద్వారా వినియోగదారులు తమ బంగారం విలువలో 90 శాతం వరకు రుణంగా పొందవచ్చని పేర్కొంది. ఈ పథకం కింద కనీసం రూ. 25,000 నుంచి గరిష్ఠంగా రూ. 25 లక్షల వరకు రుణం తీసుకోవచ్చు. తీసుకున్న రుణాన్ని తిరిగి చెల్లించేందుకు మూడేళ్ల వరకు సౌకర్యవంతమైన కాలపరిమితిని కూడా బ్యాంకు కల్పిస్తోంది.

విలేకరులు కావలెను
సీనియర్ జర్నలిస్టుల సారథ్యంలో వస్తోన్న జాతీయ తెలుగు దినపత్రిక 'సూర్య' కి నిబద్ధత కలిగిన యువ, నవతరం కలం యోధులు కావాలి.
96667 32777
ప్రభాత సూర్య
www.suryaa.news

# మేం పార్టీ మారలేదు




- బీఆర్ఎస్ ఎమ్మెల్యేలుగానే కొనసాగుతున్నాం
- అసెంబ్లీ రికార్డుల్లోనూ అలాగే ఉంది
- నోటీసులకు వివరణ ఇవ్వనున్న ఎమ్మెల్యేలు!
- స్పీకర్ ఢిల్లీ నుంచి వచ్చాక మిగిలిన వారికి నోటీస్
- పార్టీ మారలేదని కృష్ణమోహన్‌రెడ్డి పునరుద్ఘాటన

**సూర్య హైదరాబాద్**

పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టాన్ని అనుసరించి స్పీకర్ ప్రసాద్‌కుమార్ జారీ చేసిన నోటీసులకు ఎమ్మెల్యేలు ఏమని సమాధానం ఇస్తారు? ప్రస్తుతం రాజకీయ వర్గాల్లో ప్రధానంగా ఈ అంశంపైనే చర్చ జరుగుతోంది. బీఆర్ఎస్ టికెట్‌పై గెలిచి కాంగ్రెస్‌లో చేరిన 10 మంది ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలంటూ ఆ పార్టీ ఇచ్చిన ఫిర్యాదుల పరిష్కారానికి ఉపక్రమించిన స్పీకర్ ప్రసాద్‌కుమార్.. ఐదుగురు ఎమ్మెల్యేలకు నోటీసులు జారీ చేసిన సంగతి తెలిసిందే. ఆలిండియా స్పీకర్స్ కాన్ఫరెన్స్‌లో పాల్గొనేందుకు ఢిల్లీకి వెళ్లిన స్పీకర్.. మంగళవారం తిరిగి హైదరాబాద్‌కు రానున్నారు. - మిగతా2లో



## ఏడాదికి 50 రాకెట్లు ప్రయోగించగలమా?

- అంతరిక్ష శాస్త్రవేత్తలను ప్రశ్నించిన ప్రధాని మోదీ
- ప్రైవేటు రంగం ముందుకొచ్చి సహకరించాలని పిలుపు
- భవిష్యత్తులో చేపట్టే మిషన్ల కోసం భారత్ వ్యోమగాముల సమూహాన్ని ఏర్పాటు

3

## కాళేశ్వరం నివేదికపై చట్టప్రకారం పనిచేయాలి

- "కాళేశ్వరం ప్రాజెక్టులో అధికార దుర్వినియోగం, అవినీతి జరిగిందని మేం మొదటి నుంచీ చెబుతూనే ఉన్నాం
- గత ప్రభుత్వం తప్పు చేస్తోందన్నాం.
- ఇంజినీర్ల సలహాలు తీసుకోకుండా నిర్మించారని విశ్రాంత ఇంజినీర్ల ఫోరం అనేకమార్లు చెప్పింది.
- ఓట్ల తొలగింపుపై రాహుల్ గాంధీ అవగాహన లేకుండా మాట్లాడుతున్నారు
- తెలంగాణలో అనేకమందికి రెండు మూడు చోట్ల ఓట్లు ఉన్నాయి.
- కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి



**సూర్య హైదరాబాద్**

కాళేశ్వరం నివేదికపై రాష్ట్ర ప్రభుత్వం చట్టప్రకారం పనిచేయాల్సిన అవసరం ఉందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. శనివారం బేగంపేటలోని హరిత ప్లాజాలో కిషన్‌రెడ్డి విలేకరులతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. "కాళేశ్వరం ప్రాజెక్టులో అధికార దుర్వినియోగం, అవినీతి జరిగిందని మేం మొదటి నుంచీ చెబుతూనే ఉన్నాం. గత ప్రభుత్వం తప్పు చేస్తోందన్నాం. ఇంజినీర్ల సలహాలు తీసుకోకుండా నిర్మించారని విశ్రాంత ఇంజినీర్ల ఫోరం అనేకమార్లు చెప్పింది. అనుకున్నట్టే ప్రమాదం జరిగింది. విపక్షంలో ఉన్నప్పుడు సీబీఐ దర్యాప్తు కోరుతూ లేఖ రాసిన కాంగ్రెస్ ఇప్పుడు మాటమార్చింది. కమిషన్ నివేదికపై రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుంటుందో వేచిచూద్దాం. ఎవరిపైనా చర్య తీసుకోవాల్సిన అవసరం లేదని ఇటీవల - మిగతా2లో


## 2047 నాటికి స్పేస్ లీడర్ ఇండియా

- అంతరిక్ష ప్రయోగాల్లో మనకు తిరుగులేదు
- 'గగన్‌యాన్' మిషన్ వ్యోమగాముల ధీమా
- అంతరిక్ష ప్రయోగాల్లో భారత్‌కిక స్వర్ణయుగమే శుభాంశు భవిష్యవాణి

3




## ఇబ్బందైతే కొనకండి!



- చమురు ఉత్పత్తులపై ట్రంప్ సర్కార్‌కు తెగేసి చెప్పిన విదేశాంగ మంత్రి జైశంకర్
- స్వప్రయోజనాలతో కూడిన అధికారిక వ్యాపారం మీది!
- మాది వ్యాపారమంటారా?
- ట్రంప్ విదేశాంగ విధానం పూర్తిగా అగమ్యగోచరం
- ముందు సొంతిల్లు దిద్దుకోండి అమెరికాకు పదునైన చురకలు

3

## అధికార లాంఛనాలతో.. నేడు సురవరానికి వీడ్కోలు

- అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశం
- నేటి మధ్యాహ్నం 3 గంటలకు అంతిమయాత్ర
- ఏపీ సీఎం చంద్రబాబు, తమిళనాడు సీఎం స్టాలిన్
- సహా ప్రముఖుల సంతాపం

వివరాలు 3లో..



India Post

### అమెరికాకు తపాలా సర్వీసులు తాత్కాలికంగా బంద్

- ఈ నెల 25 నుంచే అమల్లోకి..
- 100 డాలర్ల దాకా విలువైన లేఖలు, డాక్యుమెంట్లు, గిఫ్ట్ ఐటమ్స్ పంపొచ్చు
- అవి మినహా ఇతర పార్సిళ్ల బుకింగ్‌లు నిలిపివేత
- తపాలా శాఖ ప్రకటన

**సూర్య హైదరాబాద్**

అమెరికాకు కొన్ని రకాల తపాలా సేవలను ఈ నెల 25వ తేదీ నుంచి తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు భారత తపాలా శాఖ ప్రకటించింది. పన్ను నిబంధనల్లో అమెరికా ప్రభుత్వం మార్పులు చేయడమే ఇందుకు కారణమని వెల్లడించింది. ప్రధానంగా పార్సిల్ సేవలను నిలిపివేయనున్నట్లు పేర్కొంది. 800 డాలర్ల వరకు విలువైన వస్తువులపై పన్నురహిత మినహాయింపులను ఉపసంహరిస్తున్నట్లు - మిగతా3లో

# బీసీ కోటాపై కమిటీ



## పార్టీ తరఫునే బీసీలకు 42% రిజర్వేషన్లు బిల్లుల ఆమోదంలో జాప్యంతో కాంగ్రెస్ యోచన

- ప్రముఖ న్యాయ నిపుణులతో సంప్రదింపులు జరిపేందుకే..
- మంత్రులు భట్టి, ఉత్తమ్, పొన్నం, శ్రీధర్‌బాబు, సీతక్కలతో ఏర్పాటు
- టీపీసీసీ రాజకీయ వ్యవహారాల కమిటీ సమావేశంలో నిర్ణయం
- బీసీ రిజర్వేషన్లపై ఈ నెల 26 కల్లా సర్కారుకు నివేదిక
- 27న ఆ నివేదిక డెడికేషన్ కమిటీ ముందుకు 29న క్యాబినెట్‌లో చర్చించి, స్థానిక ఎన్నికలపై నిర్ణయం
- ఎన్నికలకు వెళ్లాల్సిందేనన్న మెజారిటీ సభ్యులు
- బీసీలకు మేలు జరగాలన్న సీఎం

**సూర్య హైదరాబాద్**

రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై న్యాయనిపుణులతో విస్తృత సంప్రదింపులు జరపాలని టీపీసీసీ రాజకీయ వ్యవహారాల కమిటీ (పీఏసీ) నిర్ణయించింది. నిపుణుల సలహా మేరకు ముందుకెళ్లాలని తీర్మానించింది. న్యాయ కోవిదులతో సంప్రదింపులు జరిపేందుకు ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్క, మంత్రులు ఉత్తమ్, శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, సీతక్కలతో టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ కమిటీని ఏర్పాటు చేశారు. స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు ఉన్న మార్గాలపై దేశంలోని ప్రముఖ న్యాయ, రాజ్యాంగ నిపుణులతో ఈ కమిటీ సంప్రదింపులు జరపనుంది. స్థానిక ఎన్నికల్లో ఎస్సీ, ఎస్టీలకు ఉన్న 27 శాతం రిజర్వేషన్‌కు తోడు బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తే.. మొత్తం రిజర్వేషన్లు 69 శాతానికి చేరతాయి. ఈ రిజర్వేషన్లతో - మిగతా2లో

# బీసీ కోటాపై కమిటీ

-మొదటిపేజీ తరువాయి

స్థానిక ఎన్నికలకు వెళ్లడానికి ఉన్న అవకాశాలపై న్యాయకోవిదులు, రాజ్యాంగ నిపుణుల నుంచి కమిటీ అభిప్రాయాలు తీసుకోనుంది. కులగణన సర్వేపై ఏర్పాటైన నిపుణుల కమిటీ చైర్మన్ జస్టిస్ సుదర్శన్‌రెడ్డి అభిప్రాయాన్ని కూడా తీసుకోనుంది. వీటన్నింటితో కూడిన నివేదికను ఈ నెల 26 కల్లా ప్రభుత్వానికి సమర్పించనుంది. ఆ నివేదికను ప్రభుత్వం డెడికేటెడ్ కమిషన్‌కు ఇవ్వనుంది. కమిషన్ దానిపై అధ్యయనం చేసి.. స్థానిక ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లపై ప్రభుత్వానికి సూచన చేయనుంది. ఈ నెల 29న రాష్ట్ర క్యాబినెట్ సమావేశమై కమిషన్ సూచన ఆధారంగా బీసీ రిజర్వేషన్లపై నిర్ణయం తీసుకోనుంది. గాంధీభవన్‌లో శనివారం టీపీసీసీ చీఫ్ మహేశ్‌గౌడ్ అధ్యక్షతన జరిగిన పీఏసీ, టీపీసీసీ సలహా కమిటీల ఉమ్మడి సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. ఈ సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి, పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షినటరాజన్, మంత్రులు, పీఏసీ, సలహా కమిటీల సభ్యులు పాల్గొన్నారు.

**బీసీ బిల్లులపై లాయర్లను నియమించాం**

విద్య, ఉద్యోగాలు.. స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించిన రెండు బిల్లులూ రాష్ట్రపతి వద్ద పెండింగ్‌లో ఉన్న అంశంపై ప్రభుత్వం తరఫున సుప్రీం కోర్టులో వాదన వినిపించేందుకు ప్రముఖ న్యాయవాదులు అభిషేక్ సింఘ్వి, నిరంజన్‌రెడ్డిలను నియమించినట్లు సీఎం రేవంత్‌రెడ్డి వెల్లడించారు. రాష్ట్రాలు పంపిన బిల్లులను రాష్ట్రపతి 90 రోజుల్లో పరిష్కరించాలని సుప్రీం కోర్టు తీర్పు ఇచ్చిన నేపథ్యంలో ప్రస్తుతం రాష్ట్రపతి వద్ద పెండింగ్‌లో ఉన్న బీసీ బిల్లులపై సుప్రీం కోర్టులో పిటిషన్ వేయాలన్న అంశం పీఏసీలో చర్చకు వచ్చింది. దీనిపై సీఎం రేవంత్‌రెడ్డి స్పందిస్తూ.. 90 రోజుల్లో రాష్ట్రపతి బిల్లులను ఆమోదించాలన్న అంశంపైన సుప్రీంకోర్టులో మన వాదనలు వినిపించడానికి ఇద్దరు న్యాయవాదులను నియమించామని వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున అభిప్రాయం చెప్పే క్రమంలోనే రాష్ట్రపతి వద్ద ఉన్న బీసీ బిల్లుల అంశాన్నీ ప్రస్తావించనున్నట్లు తెలిపారు. ప్రత్యేక పిటిషన్ వేస్తే కేసు లిస్ట్ కావడానికి ఎక్కువ సమయం పడుతుందన్నారు. ఈ సందర్భంగా స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించే అంశంలో ప్రభుత్వం ముందున్న మూడు ప్రత్యామ్నాయాలను పీఏసీ సభ్యులకు సీఎం వివరించారు. రాహుల్‌గాంధీ, పార్టీ ఆదేశం మేరకు రాష్ట్రంలో కులగణన చేపట్టి.. విద్య, ఉద్యోగాలు, స్థానిక ఎన్నికల్లోనూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ అసెంబ్లీ ఆమోదించిన రెండు బిల్లులూ ప్రస్తుతం రాష్ట్రపతి వద్ద పెండింగ్‌లో ఉన్నాయన్నారు. అలాగే స్థానిక ఎన్నికల్లో రిజర్వేషన్లు 50 శాతం మించకుండా కేసీఆర్ చట్టం తీసుకొస్తే, అడ్డంకిని తొలగించడానికి పంచాయతీరాజ్ చట్టానికి సవరణ ఆర్డినెన్సును తీసుకువచ్చామని తెలిపారు. కేసీఆర్ తెచ్చిన చట్టం ప్రకారం బీసీలకు ఒక్క శాతం రిజర్వేషన్ కూడా పెరగదన్నారు. ఈ క్రమంలో ప్రభుత్వం ముందు మూడు ప్రత్యామ్నాయాలు ఉన్నాయని రేవంత్ వివరించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ బీసీలకు మేలు జరగాల్సిందేనన్నారు. స్థానిక ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్‌ను



42 శాతానికి పెంచుతూ జీవో తీసుకురావడం ఒకటి కాగా.. పార్టీ పరంగా బీసీలకు 42 శాతం టికెట్లు ఇవ్వాలని నిర్ణయం తీసుకుని సెప్టెంబరు 30లోగా ఎన్నికలకు వెళ్లడం రెండోదని చెప్పారు. రాష్ట్రపతి వద్ద పెండింగ్‌లో ఉన్న రెండు బిల్లులను ఆమోదించుకోవడం కోసం న్యాయపోరాటం చేయడం, కేంద్రంపై ఒత్తిడి తేవడం మూడో ప్రత్యామ్నాయమని తెలిపారు. ఈ మూడు అంశాలను పీఏసీలో చర్చకు పెట్టారు. వీటిపై సభ్యులు విస్తృతంగా మాట్లాడారు. ప్రస్తుతం రాష్ట్రంలో పార్టీకి మంచి వాతావరణం ఉందని, వెంటనే స్థానిక ఎన్నికలకు వెళ్లడం మేలని 90 శాతానికి పైగా సభ్యులు అభిప్రాయపడ్డారు. అయితే ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు చట్ట పరంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇచ్చాకే ఎన్నికలకు వెళ్లాలన్న అభిప్రాయాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్, సీనియర్ నేత వి.హన్మంతరావు, ఖనిజాభివృద్ధి సంస్థ చైర్మన్ ఈరవత్రి అనిల్ తదితరులు వినిపించారు. అందరి అభిప్రాయాలనూ పరిగణనలోకి తీసుకున్న పీఏసీ.. న్యాయనిపుణుల అభిప్రాయాలు తీసుకోవాలన్న నిర్ణయానికి వచ్చింది. అందుకోసం మంత్రులతో కమిటీ వేయాలని నిర్ణయించింది.

**జస్టిస్ సుదర్శన్‌రెడ్డికి మద్దతు ఇవ్వండి**

ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఇండియా కూటమి అభ్యర్థి.. తెలుగువాడైన జస్టిస్ సుదర్శన్‌రెడ్డికి తెలుగు రాష్ట్రాలకు చెందిన అన్ని పార్టీలూ మద్దతు తెలిపి గెలిపించాలని కోరుతూ పీఏసీ తీర్మానించింది. తెలంగాణకు చెందిన ప్రజాస్వామ్య వాది, రాజ్యాంగ నిపుణుడు జస్టిస్ సుదర్శన్‌రెడ్డిని ఇండి కూటమి తరఫున అభ్యర్థిగా ఎంపిక చేయడం పట్ల పీఏసీ హర్షం వ్యక్తం చేసింది.

**యూరియాపై బీఆర్ఎస్, బీజేపీ డ్రామా**

రాజ్యాంగ పరిరక్షణతోపాటు పౌర హక్కులను కాపాడడం కోసం జస్టిస్ సుదర్శన్‌రెడ్డి పని చేశారని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. యూరియా ఇచ్చే పార్టీకే ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో మద్దతు ఇస్తామని కేటీఆర్ అనడంతోనే వారి వైఖరి ఏంటో అర్థమవుతోందని చెప్పారు. యూరియాపై బీఆర్ఎస్, బీజేపీ కలిసి డ్రామా ఆడుతున్నాయని ఆరోపించారు. యూరియా కోసం నాలుగు సార్లు కేంద్ర మంత్రులను కలిశానన్నారు. యూరియా పంపిణీపైక్షేత్రస్థాయిలో పర్యవేక్షణను విస్తృతం చేయాలని పేర్కొన్నారు.

**26న బిహార్‌కు సీఎం, మంత్రులు: భట్టి**

ఓట్ చోరీకి వ్యతిరేకంగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ బిహార్‌లో చేపట్టిన పాదయాత్రలో ఈ నెల 26న సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు, టీపీసీసీ చీఫ్ మహేశ్‌గౌడ్, ఇతర ముఖ్యనాయకులు హాజరు కావాలని పీఏసీ భేటీలో నిర్ణయించినట్లు డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క వెల్లడించారు. పీఏసీ భేటీ అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. సీపీఐ అగ్రనేత సురవరం సుధాకర్‌రెడ్డి మరణం పట్ల పీఏసీ దిగ్భ్రాంతి వ్యక్తం చేసిందన్నారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని తీర్మానించినట్లు చెప్పారు. సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు ఆదివారం సుధాకర్‌రెడ్డి పార్థివదేహానికి నివాళులు అర్పించనున్నట్లు తెలిపారు.

**ఓట్ చోరీ ఉద్యమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలి: మహేశ్‌గౌడ్**

ఓట్ చోరీతోనే బీజేపీ మూడోసారి గెలిచిందని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ అన్నారు. రాహుల్‌గాంధీ ఈ అంశంపై సమగ్ర సమాచారాన్ని ప్రజలకు తెలియజేసి, ఉద్యమాన్ని చేపట్టారని చెప్పారు. దీన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని పీఏసీ సభ్యులకు సూచించారు. రాష్ట్రంలో ప్రజాపాలన అద్భుతమైన ఫలితాలను ఇస్తోందని, రైతు భరోసా, రుణమాఫీ, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, సన్న బియ్యం లాంటి కార్యక్రమాలకు మంచి స్పందన వస్తోందని చెప్పారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించేందుకు పుష్కలంగా అవకాశాలు ఉన్నాయన్నారు. జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నికను కూడా ప్రతిష్ఠాత్మకంగా తీసుకోవాలని చెప్పారు. కాగా, ఓట్ చోరీకి సంబంధించిన ప్రచార లోగోను పీఏసీ సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి ఆవిష్కరించారు. టీపీసీసీ చీఫ్ మహేశ్‌గౌడ్, మీనాక్షి నటరాజన్, మంత్రులు భట్టి, ఉత్తమ్, పీఏసీ సభ్యులతో కలిసి సీఎం ఈ లోగోను విడుదల చేశారు.

# హైదరాబాద్ భవిష్యత్తు కోసం హైడ్రా

హైదరాబాద్

“హైడ్రా ఏం చేస్తుందన్నది ఏడాదిలో అందరికీ అర్థమవుతుంది. కాలగమనంలో హైడ్రా విశిష్టత తెలుస్తుంది. వంద, రెండు వందల ఏళ్ల హైదరాబాద్ భవిష్యత్తు కోసం.. భవిష్యత్ తరాల ఆరోగ్య జీవనం కోసం సంస్థ పని చేస్తోంది” అని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ అన్నారు. గతంలో చెరువుల్లో ఆక్రమణలు తొలగించినప్పుడు శాపనార్థాలు పెట్టిన వారే.. దూషించిన వారే.. ఇప్పుడు చెరువుల వద్ద జరుగుతున్న అభివృద్ధిని చూసి జేజేలు కొడుతున్నారని, కూకట్‌పల్లిలోని నల్లచెరువు ఇందుకు నిదర్శనమని వ్యాఖ్యానించారు. “పర్యావరణ పరిరక్షణ, ప్రభుత్వ ఆస్తుల రక్షణ, విపత్తుల నిర్వహణ కోసం హైడ్రా ఏర్పాటైంది. దీనిని జాగ్రత్తగా ముందుకు తీసుకెళ్లాలి. సమాజానికి ఉపయోగపడేలా తీర్చిదిద్దాలి. సంస్థ ప్రారంభమైన తొలినాళ్లలో కొన్ని పొరపాట్లు జరిగాయి. వాటినిదిద్దుకుంటూ ముందుకు వెళ్తున్నాం” అని స్పష్టం చేశారు. ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి, టీయూడబ్ల్యూజే అధ్యక్షుడు విరాహత్‌అలీ ఆధ్వర్యంలో శనివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో జరిగిన ‘మీట్ ది ప్రెస్’లో రంగనాథ్ పలు అంశాలపై మాట్లాడారు. రాజకీయాలకు అతీతంగా హైడ్రా పనిచేస్తుందని, ఈ సంస్థ ఎప్పటికీ ఉంటుందని స్పష్టంచేశారు. హైడ్రా వల్ల ప్రభుత్వానికి మంచి పేరు వస్తోందా? లేదా? అన్నది కాలమే నిర్ణయిస్తుందని రంగనాథ్ పేర్కొన్నారు. హైడ్రాకు 25వేల ఫిర్యాదులు వచ్చాయని, వాటిపై చర్యలుతీసుకుంటామని చెప్పారు. మీట్ ద ప్రెస్ వివరాలు ఆయన మాటల్లోనే..

**16 నుంచి 28 ఎకరాలకు..**

మొదటివిడతగా ఆరు చెరువుల అభివృద్ధికి శ్రీకారం చుట్టాం. ఇందులో కూకట్‌పల్లి నల్లచెరువు ఒకటి. గతంలో ఈ చెరువు వద్ద 16 నివాసేతర ఆక్రమణలను తొలగించినప్పుడు విమర్శలు వచ్చాయి. ఇటీవల ఆ చెరువు వద్దకు వెళ్తే.. స్థానికులు వచ్చి, సంతోషం



వ్యక్తంచేశారు. ఆక్రమణల తొలగింపుతో కొందరికి ఇబ్బంది కలగొచ్చు.. కానీ చాలా మందికి ఉపయుక్తంగా ఉంది. 16 ఎకరాలు ఉన్న ఆ చెరువు విస్తీర్ణం ఇప్పుడు 28 ఎకరాలకు పెరిగింది. ఆదివారం చెరువు పరిసరాల్లో పిక్నిక్ వాతావరణం ఉంటోంది. ఇప్పటి వరకు రూ.30 వేల కోట్ల విలువైన 500ఎకరాలకుపైనా ప్రభుత్వ భూములు, పార్కులు, చెరువుల ఆక్రమణ స్థలాలను స్వాధీనం చేసుకున్నాం. భవిష్యత్‌లో కబ్జా అయ్యే అవకాశాలున్న స్థలాల చుట్టూ కంచె వేస్తున్నాం. ఈ క్రమంలో బెదిరింపులు వస్తున్నాయి. బతుకమ్మ కుంట విషయంలో దావూద్ ఇబ్రహీం తరహాలో కొందరు భయపెట్టే ప్రయత్నాలు చేశారు. ఇప్పటి వరకు 80చెరువులకు ప్రాథమిక నోటిఫికేషన్ మాత్రమే విడుదలైంది. ఎఫ్‌టీఎల్‌ను ఇంకా నిర్ధారించలేదు. శాస్త్రీయంగా, సాంకేతికంగా, చట్టపరంగా.. సర్వే ఆఫ్ ఇండియా టోపోషీట్స్, నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ మ్యాపులు, రెవెన్యూ, నీటిపారుదల రికార్డుల ఆధారంగా ఎఫ్‌టీఎల్‌ను నిర్ధారిస్తాం. ఎన్‌జీఆర్ఐ సహకారంతో ఏయే ప్రాంతాల్లో ఎక్కువ నీరు భూమిలోకి ఇంకే అవకాశముందో గుర్తించి.. తొలుత అక్కడి చెరువులను పునరుద్ధరిస్తాం. తద్వారా భూగర్భ జలాలు పెరిగే అవకాశముంటుంది. చాలా చెరువుల్లో ప్రతీ 100 లీటర్ల వర్షపు/వరద నీటిలో 2–3లీటర్లే భూమిలోకి ఇంకుతున్నాయి. చెరువుల తరహాలో నాలాలనూ నోటిఫై చేస్తాం. గతంలో నాలాల వెడల్పు, లోతు ఎంత ఉండేది? ఇప్పుడు ఎంత ఉందన్న లెక్కలు తీస్తున్నాం. నివాసాల జోలికి వెళ్లకుండా.. ఇతర ఆక్రమణలను తొలగిస్తాం. 55 కిలోమీటర్ల మేర ఉన్న బుల్కాపూర్ నాలా.. కొన్ని చోట్ల మూసుకుపోయింది. దాన్ని పునరుద్ధరిస్తున్నాం. సున్నం చెరువు, ఇతర జల వనరుల్లో నీటి నమూనాలను పరీక్షించాం. క్యాన్సర్ కారకాలు, సంతానోత్పత్తిపై ప్రభావం చూపే, ప్రజారోగ్యాన్ని దెబ్బతీసే అవశేషాలు ఉన్నట్లు గుర్తించాం. హుస్సేన్‌సాగర్‌లో నీటి నాణ్యత మెరుగుపడాలని ఆకాంక్షిస్తున్నాం. హైదరాబాద్‌ను ప్లాస్టిక్–ఫ్రీ మార్చాలని నిర్ణయించాం.

**ఏ కాలేజీ అయినా చట్టప్రకారమే...**

ఫాతిమా కాలేజీ భవనాలకు మినహాయింపు లేదు. అక్కడి సల్కం చెరువు ఎఫ్‌టీఎల్ నిర్ధారణ పూర్తయ్యాక చట్ట ప్రకారం ముందుకెళ్తాం. విద్యాసంవత్సరం మధ్యలో కూల్చివేతలు చేపడితే విద్యార్థులకు ఇబ్బంది అవుతుందని భావించాం. ఫాతిమా కాలేజీ అయినా మల్లారెడ్డి, పల్లా రాజేశ్వర్‌రెడ్డి విద్యాసంస్థలైనా చట్ట ప్రకారం వ్యవహరిస్తాం. గండిపేటలో ప్రజాప్రతినిధుల అతి?థి గృహాలు, ఇతర ఆక్రమణలను కూల్చివేశాం. హిమాయత్‌సాగర్‌కు సంబంధించి ప్రాథమిక ఎఫ్‌టీఎల్ ప్రకటన వెలువడాల్సి ఉన్నందున.. చర్యలు తీసుకోలేకపోయాం. వాతావరణ సమాచారంలో కొంత అస్పష్టత ఉందని, క్షేత్రస్థాయిలో తగిన సదుపాయాలతో ఈ సమస్యను అధిగమించవచ్చు. ఇటీవల భారీ వర్షాలు పడతాయని అప్రమత్తమైనా.. ఆ స్థాయిలో వానపడలేదు.

## కాళేశ్వరం నివేదికపై చట్టప్రకారం పనిచేయాలి

-మొదటిపేజీ తరువాయి

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రాజెక్టుల్లో సాంకేతిక లోపాలుంటే వాటి గురించి ఎన్‌డీఎస్‌ఏ చెబుతుంది తప్ప అవినీతి గురించి చెప్పదు. కాళేశ్వరంపై మరింత లోతైన దర్యాప్తు చేస్తే బాగుండేది.

**అవసరానికి మించి నిల్వతోనే యూరియా కొరత**

రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నాకు ఫోన్ చేసి 50 వేల టన్నుల యూరియా ఇవ్వాలని కోరారు. ఆ మేరకు కేంద్రం అందిస్తుంది. రాష్ట్రంలో సీజన్ ప్రారంభం కాకముందే యూరియా కొరత ఉందని మంత్రులు ప్రచారం చేయడంతో కొందరు అవసరానికి మించి నిల్వ చేయడంతోనే కొరత ఏర్పడింది. ఓట్ల తొలగింపుపై రాహుల్ గాంధీ అవగాహన లేకుండా మాట్లాడుతున్నారు. తెలంగాణలో అనేకమందికి రెండు మూడు చోట్ల ఓట్లు ఉన్నాయి. అలా ఒక్క హైదరాబాద్‌లోనే 4 లక్షల వరకు ఓట్లను తొలగించవచ్చు. ఉప రాష్ట్రపతి ఎన్నిక విషయంలో మేం భారత రాష్ట్ర సమితి, వైకాపాల మద్దతు కోరలేదు. దీనిపై పార్టీ ఇంకా నిర్ణయం తీసుకోలేదు. రాష్ట్రంలో మెట్రో రెండో దశకు కేంద్రం నిధులిస్తుంది. మొదటి దశను నిర్వహిస్తున్న ఎల్‌అండ్‌టీ కంపెనీ రూ.3,500 కోట్ల నష్టాల్లో ఉన్నామని తెలిపింది. అందువల్ల రెండో దశ నిర్మాణం చేపట్టే ఏజెన్సీపై స్పష్టత రావాల్సి ఉంది” అని కిషన్‌రెడ్డి అన్నారు. వచ్చే శాసనసభ ఎన్నికల్లోపు రాష్ట్రంలో కేంద్రం చేపట్టిన ప్రాజెక్టులన్నీ పూర్తి చేస్తామని ఆయన పేర్కొన్నారు.

## మేం పార్టీ మారలేదు

-మొదటిపేజీ తరువాయి

ఆయన వచ్చాక మిగిలిన ఐదుగురు ఎమ్మెల్యేలకూ నోటీసులు జారీ చేయనున్నట్లు అసెంబ్లీ వర్గాల సమాచారం. దీంతో నోటీసులు అందుకున్న, అందుకోనున్న ఎమ్మెల్యేలు ఈ గండం నుంచి ఎలా గట్టెక్కుతారన్న చర్చ సర్వత్రా జరుగుతోంది. తాము పార్టీ మారలేదని, నియోజకవర్గ అభివృద్ధి కోసమే సీఎం రేవంత్‌రెడ్డిని కలిశామని పలువురు ఎమ్మెల్యేలు ఇప్పటికే ప్రకటించారు. అయితే ఆయా ఎమ్మెల్యేలు క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ కార్యక్రమాల్లో పాలుపంచుకుంటున్న నేపథ్యంలో స్పీకర్ వద్ద జరిగే విచారణలో ఏమని సమాధానం ఇస్తారన్నది ఆసక్తికరంగా మారింది. తాము పార్టీ మారలేదని, అసెంబ్లీ రికార్డుల్లోనూ బీఆర్ఎస్ సభ్యులుగానే కొనసాగుతున్నామని వివరణ ఇవ్వనున్నట్లు చెబుతున్నారు. కానీ, బీఆర్ఎస్ నాయకత్వం ఏ విషయంలోనూ తమను కలుపుకొనిపోవడంలేదని, ఈ నేపథ్యంలో తమను ప్రత్యేక గ్రూపుగా గుర్తించాలని విచారణ సందర్భంగా స్పీకర్‌కు విజ్ఞప్తి చేసే ఆలోచన కొందరు ఎమ్మెల్యేలు చేస్తున్నట్లు చెబుతున్నారు. ఈ మేరకు స్పీకర్‌ను కోరే అవకాశం ఉందా.. అన్నదానిపై వారు న్యాయ నిపుణులను సంప్రదిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. లోక్‌సభ ఎన్నికల్లో సికింద్రాబాద్ నుంచి కాంగ్రెస్ టికెట్‌పై పోటీ చేసిన దానం నాగేందర్.. దీనికి ఏం సమాధానం ఇస్తారన్నదీ ఆసక్తికరంగా మారింది.

బీఆర్ఎసలోనే ఉన్నా: బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి

మహబూబ్‌నగర్: తాను పార్టీ మారలేదని, బీఆర్ఎసలోనే కొనసాగుతున్నానని గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి తెలిపారు. నియోజకవర్గంలో అభివృద్ధి పనుల కోసం మాత్రమే సీఎం రేవంత్‌రెడ్డిని కలిశానని చెప్పారు. శనివారం ఆయన ‘ఆంధ్రజ్యోతి’తో మాట్లాడుతూ.. స్పీకర్‌ను కలిసి నోటీసులు తీసుకుంటానని, ఆయన నిర్దేశించిన సమయంలోపు న్యాయనిపుణులను సంప్రదించి సమాధానం ఇస్తానన్నారు. ప్రభుత్వ అధికారిక కార్యక్రమాలు మినహా ఇటు కాంగ్రెస్ కార్యక్రమాల్లో గానీ, అటు బీఆర్ఎస్ కార్యక్రమాల్లో గానీ ఆయన పాల్గొనడంలేదు. కాంగ్రెస్ నేతలు తన ఫొటోలను తన అనుమతి లేకుండా ఫ్లెక్సీల్లో వాడుతున్నారంటూ పోలీసులకు ఫిర్యాదు కూడా చేశారు.

## హాస్టల్‌లో హుక్కా



కేశంపేట

రంగారెడ్డి జిల్లా కేశంపేట మండల పరిధి లోని కొత్తపేటలోని సాంఘిక సంక్షేమశాఖ హాస్టల్ లో కొందరు విద్యార్థులు హుక్కాకు అలవాటు పడ్డారు. ఏకంగా యూట్యూబ్‌లో చూసి అవసరమైన సామగ్రి ఆన్‌లైన్‌లో, తెలిసినవారి నుంచి సమకూర్చుకొని స్వయంగా హుక్కా  తయారు చేశారు. హాస్టల్‌లో ఉండే కొత్తపేటకు చెందిన ఇంటర్ విద్యార్థికి షాద్‌నగర్‌లోని ఓ హొటల్‌లో పనిచేసే మిత్రుడు ఉన్నాడు. ఇతని ద్వారా హుక్కా పీల్చడం అలవాటు చేసుకున్నాడు.  మరో ఇద్దరు విద్యార్థులకు అలవాటు చేశాడు. అలా పదోతరగతి లోపు చదువుతున్న 20 మంది హుక్కాకు బానిసలుగా మారారు. ఇదంతా ఓ నాలుగో తరగతి విద్యార్థి గమనించగా, అతడిని కొట్టి బలవంతంగా హుక్కా తాగించారు. విషయం తెలుసుకున్న వార్డెన్ ఇద్దరు విద్యార్థులను హాస్టల్ నుంచి ఇంటికి పంపించారు.  ఈ క్రమంలో శుక్రవారం రాత్రి హుక్కా పీల్చేందుకు గుర్తు తెలియని వ్యక్తి హాస్టల్ గోడ దూకి, విద్యుత్ దీపాలు ఆర్పివేశాడు. దీంతో మిగిలిన విద్యార్థులు రాత్రంతా భయంభయంగా గడిపి శనివారం ఉదయమే హాస్టల్ సిబ్బందికి తెలిపారు. హాస్టల్‌లో తనిఖీ చేయగా హుక్కా మిషన్‌తోపాటు సామగ్రి లభించాయి. ఇంటర్ విద్యార్థిని పోలీస్ స్టేషన్‌కు తరలించినట్టు విశ్వసనీయ సమాచారం

## డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల సమస్యలను పరిష్కరించండి

హైదరాబాద్

డబుల్ బెడ్ రూం ఇళ్ల సమస్యల్ని రెండు నెలల్లో పరిష్కరించాలని ఎంపీ ఈటల రాజేందర్ గృహనిర్మాణ, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని కోరారు. శనివారం సచివాలయంలో పొంగులేటితో మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ భేటీ అయ్యారు. మల్కాజిగిరి పార్లమెంట్ పరిధిలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సమస్యలపై చర్చించి పలు వినతి పత్రాలు మంత్రికి అందజేశారు. అనంతరం మీడియా పాయింట్ వద్ద ఈటల మాట్లాడుతూ.. డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల కేటాయింపులు సరిగా జరగలేదని, కరెంటు, రోడ్ల సౌకర్యం, డ్రైనేజీలు, లిఫ్టు సరిగా లేవని మంత్రి దృష్టికి తీసుకెళ్లినట్టు వెల్లడించారు. ఈ సమస్యలు పరిష్కారం కాకుండా డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలో నివాస ఉండటం కష్టంగా ఉందని రెండు నెలల్లో పరిష్కారం చూపించాలని అడిగినట్టు తెలిపారు. హుజురాబాద్ నియోజకవర్గంలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను కేటాయించకపోవడంతో తలుపులు, కిటికీలు పీక్కుని పోతున్నారని, కావాల్సిన మౌలిక సదుపాయాలు వెంటనే కల్పించి పేదవారికి ఇళ్లను కేటాయించాలని మంత్రిని కోరామన్నారు. యూరియా కొరతపై రాజకీయం చేయకుండా చర్యలు తీసుకోవాలని, రాష్ట్ర సమగ్ర అభివృద్ధిలో భాజపా ఎంపీల సహకారం ఎప్పటికీ ఉంటుందని మంత్రికి తెలియజేసినట్టు ఈటల పేర్కొన్నారు.

# ఇబ్బందైతే కొనకండి!

న్యూఢిల్లీ

భారత్ నుంచి ముడి చమురు సహా పలు రకాల శుద్ధిచేసిన ఉత్పత్తులను కొనడం మీకు ఇబ్బంది అనుకుంటే అస్సలు కొనొద్దని ట్రంప్ సర్కార్‌కు భారత విదేశాగ మంత్రి జైశంకర్ తెగేసి చెప్పారు. ట్రంప్ పాలనాయంత్రాంగం అనుక్షణం స్వప్రయోజనాలతో వాణిజ్యంచేస్తూ భారత్ సైతం అదేపనిచేస్తుంటే తప్పుబట్టడం హాస్యాస్పదంగా ఉందని జైశంకర్ వ్యాఖ్యానించారు. పలుదేశాలపై ఎడాపెడా పన్నుల పిడిగుద్దులు కురిపించే ట్రంప్ అవలంభించే విదేశాంగ విధానం పూర్తిగా అగమ్యగోచరంగా తయారైందని ఎద్దేవాచేశారు. ఢిల్లీలో జరుగుతున్న 'వరల్డ్ లీడర్స్ ఫోరమ్'లో ఆయన అతిథిగా పాల్గొని పలు అంశాలపై నిర్మొహమాటంగా మాట్లాడారు. "మా సరుకు కొనాలని మీపై ఒత్తిడి చేయట్లేదు కదా. మీరు భారతీయ చమురు ఉత్పత్తులను కొనకపోతే వేరే దేశాలు కొంటాయి. సరుకులను యూరప్ అమ్ముతుంది. అమెరికా కూడా అమ్ముతుంది. భారత్ సైతం అమ్ముతుంది. మావి వద్దనుకుంటే, సమస్య అనుకుంటే కొనకుంటే సరిపోతుందికదా"అని జైశంకర్ వ్యాఖ్యానించారు.'అమెరికా సంప్రదాయక విదేశాంగ విధానానికి ట్రంప్ తిలోదకాలిచ్చారు. ఏ దేశం గురించి ఆయన ఏం అనుకుంటున్నారో ఎవ్వరికీ తెలీదు. అసలు ట్రంప్ సారథ్యంలో అమెరికా విదేశాంగ విధానం అగమ్యగోచరంగా, అధ్వానంగా తయారైంది. ఇలాంటి విదేశాంగ విధానాన్ని, ఇంత బాహాటంగా అమలుచేసిన



అమెరికా అధ్యక్షుడిని ప్రపంచం కనీవినీ ఎరుగదు. సొంత వ్యాపారం, వాణిజ్యం పెంచుకోవడంపైనే ట్రంప్ సర్కార్ దృష్టిపెడుతుందని అందరూ అంటారు. మరి అలాంటప్పుడు భారత్ వంటి దేశాలు రష్యా వంటి దేశాలతో వాణిజ్యం చేస్తుంటే మీకొచ్చిన ఇబ్బంది ఏంటి?. మీరు చేస్తున్న పనిని వేరొకరు చేయొద్దనడం హాస్యాస్పదం. సొంతింటిని గాలికొదిలేసి పక్కింట్లో ఏం జరుగుతుందా అని ట్రంప్ యంత్రాంగం తొంగి చూస్తుంటే నవ్వొస్తోంది. ముందు మీ ఇంటిని చక్కదిద్దుకోండి"అని ట్రంప్‌కు జైశంకర్ చురకటించారు.

**మధ్యవర్తిత్వం ఉత్తిదే**

"మేలో ఆపరేషన్ సిందూర్ తర్వాత పాకిస్తాన్, భారత్ యుద్ధంలో మునిగిపోకుండా తాను ఆపానని బీరాలు పలుకుతున్న ట్రంప్ మాటల్లో ఆవగింజంత అయినా నిజం లేదు. అసలు మధ్యవర్తిత్వాన్ని భారత్ ఏనాడూ ప్రోత్సహించలేదు. గతంలోనూ తగాదా తీర్చమని ఎవ్వరినీ పెద్దమనిగా పిలవలేదు. 1970వ దశకం నుంచి చూసినా గత అర్ధశతాబ్దకాలంలో పాకిస్తాన్‌తో పొరపొచ్చాలకు సంబంధించి ఎలాంటి మధ్యవర్తిత్వాన్ని అంగీకరించకూడదని భారత్ ఏనాడో నిర్ణయించుకుంది"అని అన్నారు.

**అన్నింట్లో వైఖరి సుస్పష్టం**

"ప్రతి అంశానికి సంబంధించి భారత్‌కు స్పష్టమైన విధానముంది. అమెరికా 50 శాతం టారిఫ్‌లు విధించినాసరే ఎలాంటి వాణిజ్య ఒప్పందాల్లోనైనా మన రైతుల ప్రయోజనాలే భారతప్రభుత్వానికి అత్యున్నతం. వ్యూహాత్మక వాణిజ్యం మొదలు రక్షణ, టారిఫ్‌లు, మధ్యవర్తిత్వం దాకా ప్రతి అంశంలో భారత్ స్వీయప్రయోజనాలకే విలువ ఇస్తుంది. అమెరికాతో వాణిజ్య ఒప్పందానికి సంబంధించి అమెరికా ప్రతినిధి బృందంతో ఇంకా చర్చలు కొనసాగుతున్నాయి. సాగు, డెయిరీ ఉత్పత్తుల విషయంలో రైతుల ప్రయోజనాలు, సూక్ష్మ,చిన్న,మధ్యతరహా పరిశ్రమల పరిరక్షణకు భారత్ పట్టుబట్టడంతో ఈ అంశాల్లో ఇంకా ప్రతిష్టంభన కొనసాగుతోంది"అని జైశంకర్ అన్నారు. పన్నుల భారం మోపడంతో అమెరికా సత్సంబంధాలు సన్నగిల్లి కొత్తగా చైనాతో బంధం కాస్తంత బలపడిందన్న వాదనను ఆయన కొట్టిపారేశారు. "ఒక సందర్భాన్ని వేరొక సందర్భంతో పోల్చిచూసి తుది నిర్ణయానికి, అంచనాకు రావడం సబబుకాదు"అని వ్యాఖ్యానించారు.

# అధికార లాంఛనాలతో.. నేడుసురవరానికి వీడ్కోలు

న్యూఢిల్లీ/హైదరాబాద్/అమరావతి

సీపీఐ మాజీ జాతీయ కార్యదర్శి, మాజీ ఎంపీ సురవరం సుధాకర్‌రెడ్డి అంత్యక్రియలు అధికారిక లాంఛనాలతో జరగనున్నాయి. సీఎం రేవంత్ రెడ్డి ఈ మేరకు అధికారులను శనివారం ఆదేశించారు. ఇందుకు సంబంధించి ముఖ్యమంత్రి కార్యాలయం ఓ ప్రకటన చేసింది. సురవరం అంతిమయాత్ర ను ఆదివారం నిర్వహిస్తున్నామని సీపీఐ ప్రకటించింది. సురవరం భౌతికకాయాన్ని ఆదివారం ఉదయం 9 గంటలకు గచ్చిబౌలిలోని కేర్ ఆస్పత్రి నుంచి హిమాయత్‌నగర్‌లోని పార్టీ కార్యాలయం(మగ్దూం భవన్)కి తరలిస్తారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు భౌతికకాయాన్ని ప్రజల సందర్శనకు ఉంచుతారు. అనంతరం పార్టీ కార్యాలయం నుంచి గాంధీ వైద్య కళాశాల వరకు అంతిమయాత్ర నిర్వహిస్తారు. సురవరం భౌతికకాయాన్ని వైద్య, విద్య పరిశోధనల నిమిత్తం వైద్యకళాశాలకు అప్పగించనున్నారు. కాగా, పార్టీ శ్రేణులు ఎర్ర వస్త్రాలు ధరించి సురవరం అంతిమయాత్రలో పాల్గొనాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని కోరారు.

**అత్యున్నత నేతల్లో ఒకరు సురవరం**

దేశంలోని అణగారిన వర్గాల ప్రజల కోసం జీవితాన్ని అంకితం చేసిన గొప్ప నాయకుడు సురవరం అని సీపీఐ కొనియాడింది. భారత కమ్యూనిస్టు అత్యున్నత నాయకుల్లో ఒకరిగా సురవరం ఎప్పటికీ గుర్తుండిపోతారని పేర్కొంది. ఈ మేరకు ఢిల్లీలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో సురవరం చిత్రపటానికి సీపీఐ నేతలు నివాళులర్పించారు. సురవరం మరణానికి సంతాపంగా పార్టీ జెండా అవనతం చేశారు. అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) ప్రధాన కార్యదర్శిగా, అఖిల



భారత యువజన సమాఖ్య(ఏఐవైఎఫ్) అధ్యక్షుడిగా సురవరం చేసిన ప్రజాపోరాటాలను నాయకులు ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. నల్లగొండలో ఫ్లోరైడ్ కాలుష్యం, రైతుల సమస్యలు, నల్లధనం, 2జీ కుంభకోణం వంటి అంశాలపై పార్లమెంటులో చేసిన ప్రసంగాలతో సురవరం అన్ని పార్టీల గౌరవం పొందారని స్మరించుకున్నారు. ఇక, హైదరాబాద్ కేర్ ఆస్పత్రిలో ఉన్న సురవరం భౌతికకాయాన్ని పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా, రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు పలువురు నేతలు శనివారం సందర్శించారు. పార్టీ కార్యాలయంలో సురవరం చిత్రపటానికి నివాళి అర్పించారు.

**ప్రముఖుల సంతాపం**

సురవరం మరణం పట్ల ఏపీ సీఎం చంద్రబాబునాయుడు, తమిళనాడు సీఎం స్టాలిన్, కేరళ సీఎం పినరయి విజయన్ సహా పలువురు ప్రముఖులు సంతాపం తెలియజేశారు. నిత్యం ప్రజల కోసమే పని చేసే సురవరం ఇక లేరంటే నమ్మలేకపోతున్నానని చంద్రబాబు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సురవరం కుటుంబసభ్యులకు సానుభూతి తెలియజేశారు. న్యాయంకోసం, ఆత్మగౌరవం కోసం సురవరం సాగించిన ఉద్యమజీవితం స్ఫూర్తిదాయకమని తమిళనాడు సీఎం స్టాలిన్ పేర్కొన్నారు. సురవరం కమ్యూనిస్టు నాయకుడే కాక గొప్ప పార్లమెంటేరియన్ అని కేరళ సీఎం పినరయి కొనియాడారు. ఏపీ మంత్రి నారా లోకేశ్ కూడా సురవరం మృతికి సంతాపం తెలియజేశారు. విద్యార్థి దశ నుంచే ప్రజాపోరాటాలు చేస్తూ.. అణగారిన వర్గాల అభ్యున్నతికి జీవితం ధారబోసిన వ్యక్తి సురవం అని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ పేర్కొన్నారు. పీడిత ప్రజల కోసం అనేక ప్రజాపోరాటాలు చేసిన ఉద్యమనేత సురవరం అని ఎమ్మెల్సీ గోరటి వెంకన్న పేర్కొన్నారు. సురవరం మరణం పార్టీకి తీరని లోటు అని సీపీఐ ఏపీ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ పేర్కొన్నారు. సురవరం మృతి పట్ల సీపీఐ(ఎం) సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే పాటూరి రామయ్య, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కమిటీ, దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర కౌన్సిల్ అధ్యక్షులు అనిల్ సంతాపం వ్యక్తం చేశారు.

**కోట్ల విజయభాస్కర్‌రెడ్డిపై సురవరం పోటీ**

సురవరం సీపీఐ తరపున 1980 నుంచి ప్రత్యక్ష ఎన్నికల బరిలోకి దిగారు. 1994లో కర్నూల్ జిల్లాలోని డోన్ నియోజకవర్గంలో అప్పటి సీఎం కోట్ల విజయభాస్కర్‌రెడ్డిపై పోటీ చేసి ఓడిపోయారు. అంతకుముందు 1980, 1985 ఎన్నికల్లో మహబూబ్‌నగర్ జిల్లా కొల్లాపూర్ నియోజకవర్గం నుంచి పోటీ చేసి ఓటమిపాలయ్యారు. ఆ తర్వాత 1998లో 12వ లోక్‌సభకు, 2004లో 14వ లోక్‌సభకు నల్లగొండ నుంచి ఎన్నికయ్యారు. కాగా, ఉమ్మడి ఏపీలో జరిగిన విద్యుత్ ఉద్యమంలో కీలకంగా వ్యవహరించారు.

## అమెరికాకు తపాలా సర్వీసులు తాత్కాలికంగా బంద్

-మొదటిపేజీ తరువాయి

అమెరికా సర్కార్ జూలై 30న ఉత్తర్వు జారీ చేసిన సంగతి తెలిసిందే. ఆగస్టు 29 నుంచి అమల్లోకి తీసుకొస్తామని వెల్లడించింది. ఈ నేపథ్యంలో అమెరికాకు పంపించే అన్ని రకాల పోస్టల్ ఐటమ్స్‌పై వాటి విలువతో సంబంధం లేకుండా ఇంటర్నేషనల్ ఎమర్జెన్సీ ఎకనామిక్ పవర్ యాక్ట్(ఐఈఈపీఏ) టారిఫ్ ఫ్రేమ్‌వర్క్ కింద కస్టమ్స్ డ్యూటీ చెల్లించాల్సి ఉంటుంది. 100 డాలర్ల దాకా విలువైన బహుమతులపై ఎలాంటి పన్ను ఉండదు. యూఎస్ కస్టమ్స్ విభాగం నుంచి అనుమతి పొందినవారు పోస్టల్ షిప్‌మెంట్స్‌పై పన్ను వసూలు చేసి, అమెరికా ప్రభుత్వానికి చెల్లించాల్సి ఉంటుంది. మరోవైపు ఈ నెల 25 నుంచి అమెరికాకు పోస్టల్ పార్సిళ్లను పంపించడం ఆపేస్తున్నట్లు విమానయాన సంస్థలు ప్రకటించాయి. తపాలా శాఖ ఇలాంటి నిర్ణయమే తీసుకుంది. 100 డాలర్ల దాకా విలువైన లేఖలు, డాక్యుమెంట్లు, గిఫ్ట్ ఐటమ్స్ మినహా ఇతర పార్సిళ్ల బుకింగ్‌ను నిలిపివేస్తున్నట్లు స్పష్టంచేసింది. పార్సిళ్లను అమెరికాకు పంపడానికి ఇప్పటికే సొమ్ము చెల్లించినవారు రీఫండ్ పొందవచ్చని సూచించింది. ఆయా పార్సిళ్లను తిరిగి పొందాలని పేర్కొంది. వినియోగదారులకు కలుగుతున్న అసౌకర్యానికి చింతిస్తున్నామని ఒక ప్రకటనలో వివరించింది. అమెరికాకు అన్ని రకాల పోస్టల్ సేవలను సాధ్యమైనంత త్వరగా పునఃప్రారంభించేందుకు చర్యలు చేపట్టనున్నట్లు తెలియజేసింది. అమెరికా పన్ను నిబంధనల్లో మార్పుల కారణంగా భారత్‌తోపాటు స్కాండినేవియా, ఆస్ట్రియా, ఫ్రాన్స్, బెల్జియం తదితర దేశాలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. ఆయా దేశాలు అమెరికాకు పార్సిల్ డెలివరీలను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు ప్రకటించాయి. డొనాల్డ్ ట్రంప్ రెండోసారి అమెరికా అధ్యక్షుడిగా పగ్గాలు చేపట్టిన తర్వాత విదేశాలపై టారిఫ్‌ల మోత మోగించిన సంగతి తెలిసిందే. ఇండియా సహా పలుదేశాలపై ప్రతీకార సుంకాలు విధించారు. ప్రపంచ దేశాలతో వాణిజ్య యుద్ధానికి తెరతీశారు. ఇందులో భాగంగానే పోస్టల్ సేవలపై పన్నురహిత మినహాయింపులను ఉపసంహరించారు.

## ఏడాదికి 50 రాకెట్లు ప్రయోగించగలమా?

న్యూఢిల్లీ

అంతరిక్ష రంగంలో భారత్ వరుస విజయాలతో దూసుకెళ్తోందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఈ రంగాన్ని అభివృద్ధి చేసేందుకు ప్రైవేటు రంగం ముందుకొచ్చి సహకరించాలని పిలుపునిచ్చారు. ఏటా 5 నుంచి 6 ప్రధాన రాకెట్లను ప్రయోగిస్తున్నామని.. ప్రతి ఏడాది 50 రాకెట్లను ప్రయోగించే స్థాయికి మనం చేరుకోగలమా..? అంటూ అంతరిక్ష శాస్త్రవేత్తలు, ఇంజనీర్లను ప్రశ్నించారు. శనివారం జాతీయ అంతరిక్ష దినోత్సవం సందర్భంగా ప్రధాని మాట్లాడారు. భవిష్యత్తులో చేపట్టే మిషన్ల కోసం భారత్ వ్యోమగాముల సమూహాన్ని ఏర్పాటు చేయబోతోందని.. ఇందులో యువత కూడా పాలుపంచుకోవాలని కోరారు. 'మనం చంద్రుడు, అంగారక గ్రహాన్ని ఇప్పటికే చేరుకున్నాం. ఇప్పుడు ఇంకా లోతైన అంతరిక్షంలోకి తొంగి చూడాలి. త్వరలోనే గగన్‌యాన్ మిషన్‌ను ప్రారంభించబోతున్నాం. అలాగే సొంత స్పేస్‌స్టేషన్‌ను కూడా నిర్మించుకోబోతున్నాం' అని చెప్పారు.

## ఉత్తరాఖండ్‌లో మళ్లీ క్లౌడ్ బరస్ట్.. పలువురు గల్లంతు

చమోలీ

ఉత్తరాఖండ్‌ను మళ్లీ భారీ వరదలు చుట్టుముట్టాయి. తాజాగా చమోలీ జిల్లాలో థరలీలో కురిసిన భారీ వర్షం కారణంగా వరదలు సంభవించాయి. ఫలితంగా అనేక నివాస ప్రాంతాలను వరద నీరు ముంచెత్తింది. లెక్కలేనన్ని వాహనాలు బురదలో కూరుకుపోయాయి. విద్యాసంస్థలను మూసివేశారు. వరదలు కారణంగా పలువురు గల్లంతైనట్లు సమాచారం. ఈ విపత్తుపై సమాచారం అందుకున్న ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలు తక్షణం వరద ప్రభావిత ప్రాంతాలకు చేరుకొని సహాయక చర్యలు మొదలుపెట్టాయి. వరదల్లో చిక్కుకున్నవారిని రక్షించి సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నాయి. ఈ ఘటనపై ఉత్తరాఖండ్ సీఎం పుష్కర్‌సింగ్ ధామి ఎక్స్ వేదికగా స్పందిస్తూ 'చమోలీ జిల్లాలోని థరాలి ప్రాంతంలో క్లౌడ్?బరస్ట్ సంభవించింది. జిల్లా యంత్రాంగం, ఎస్‌డిఆర్ఎఫ్, పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని సహాయ చర్యలు చేపడుతున్నారు. తాను స్థానిక పరిపాలన అధికారులతో నిరంతరం సంప్రదిస్తూ పరిస్థితిని పర్యవేక్షిస్తున్నాను. ప్రజలంతా సురక్షితంగా ఉండాలని కోరుకుంటున్నానని' అన్నారు ఉత్తరాఖండ్‌లో కురుస్తున్న భారీ వర్షాలు స్థానిక ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నాయి. వర్షాల కారణంగా సంభవించిన విపత్తుకు చాలా మంది ప్రాణాలు కోల్పోయారు. వేలాది ఇళ్లు ధ్వంసమయ్యాయి. అనేక అనుసంధాన రహదారులు మూసుకుపోవడంతో ప్రజలు రవాణా సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నారు. ఇంతలో ఆగస్టు 22 నుంచి 25 వరకు ఉత్తరాఖండ్‌లో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించింది. కొన్ని జిల్లాల్లో రెడ్ అలర్ట్, మరికొన్ని జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేశారు. పిథోరగఢ్, బాగేశ్వర్ జిల్లాల్లోని పాఠశాలలకు సెలవులు ప్రకటించారు. భారత వాతావరణ శాఖ తెలిపిన సమాచారం ప్రకారం అతి స్వల్ప సమయంలో భారీ వర్షాలకు దారి తీయడాన్నే క్లౌడ్ బరస్ట్ అని అంటారు.

# 2047 నాటికి స్పేస్ లీడర్ ఇండియా

న్యూఢిల్లీ

ప్రతిష్ఠాత్మక గగన్‌యాన్ మిషన్‌కు భారత అంతరిక్ష పరిశోధన సంస్థ(ఇస్రో) సిద్ధమవుతోంది. స్వదేశీ వ్యోమగాములను స్వదేశీ పరిజ్ఞానంతో, స్వదేశీ రాకెట్‌లో అంతరిక్షంలోకి పంపించేందుకు ఏర్పాట్లు చేస్తోంది. 2027లో ఈ మానవసహిత యాత్ర చేపట్టే అవకాశం ఉంది. అంతకంటే ముందు గగన్‌యాన్ యాత్ర(జీ1)లో భాగంగా ఈ ఏడాది డిసెంబర్‌లో మానవరహిత టెస్టు ఫ్లైట్‌ను ప్రయోగించబోతున్నారు. వ్యోమమిత్ర హ్యూమనాయిడ్ రోబోను అంతరిక్షంలోకి పంపిస్తారు. మానవసహిత యాత్రకు అవసరమైన సంక్లిష్ట సాంకేతిక పరిజ్ఞానం, భద్రతా ప్రమాణాలను పరీక్షించడమే జీ1 యాత్ర ఉద్దేశం. మానవసహిత గగన్‌యాన్ యాత్రకు నలుగురు వ్యోమగాములు శుభాంశు శుక్లా, ప్రశాంత్ బాలకృష్ణన్ నాయర్, అజిత్ కృష్ణన్, అంగద్ ప్రతాప్ ఎంపికయ్యారు. ఇస్రో ఆధ్వర్యంలో వారికి ఇప్పటికే శిక్షణ ప్రారంభమైంది. శుభాంశు శుక్లా ఇటీవల అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి(ఐఎస్ఎస్)కు వెళ్లొచ్చిన సంగతి తెలిసిందే. జాతీయ అంతరిక్ష దినం సందర్భంగా నలుగురు వ్యోమగాములు శనివారం సమావేశమయ్యారు. తమ అనుభవాలు పంచుకున్నారు. ఐఎస్ఎస్ నుంచి మన భూమిని దర్శించడం గొప్ప అనుభూతిని ఇచ్చిందని శుభాంశు పేర్కొన్నారు. అది అదృష్టంగా భావిస్తున్నానని చెప్పారు. మానవులకు భూమి ఎంతో విలువైన గ్రహం అని అర్థమైందని చెప్పారు. ఐఎస్ఎస్ యాత్ర తనకు అతిపెద్ద పాఠమని, ఎన్నో విషయాలు నేర్చుకున్నానని తెలిపారు. గగన్‌యాన్ యాత్ర కోసం ఆసక్తిగా ఎదురు




చూస్తున్నానని వ్యాఖ్యానించారు. భారతదేశ అంతరిక్ష ప్రయోగాల్లో ఇదొక స్వర్ణయుగమని, ఇందులో తాను భాగస్వామి అవుతున్నందుకు గర్వంగా ఉందన్నారు. ఒక వ్యోమగామి దృష్టి ఎల్లప్పుడూ సరిహద్దులకు అతీతంగా ఉంటుందని గ్రూప్ కెప్టెన్ అంగద్ ప్రతాప్ అన్నారు. అంతరిక్ష రంగంలో పనిచేసేవారు ఇతర గ్రహాలపై ఆవాసాలు, భవిష్యత్తు గురించి ఆలోచిస్తారని వెల్లడించారు. అంతరిక్ష ప్రయోగాలు మన ఆలోచనా పరిధిని విస్తృతం చేస్తాయన్నారు. గగన్‌యాన్ మిషన్ అనేది ఎన్నో ఇతర మిషన్ల సమ్మేళనం అని వివరించారు. 2047 నాటికి ఇండియా 'స్పేస్ లీడర్'గా ఎదగడానికి ఈ యాత్ర దోహదపడుతుందన్నారు. మరో 20 ఏళ్లలో మనం అగ్రస్థానానికి చేరుకోవడం ఖాయమన్నారు. ఇస్రో శాస్త్రవేత్తలపై అంగద్ ప్రతాప్ ప్రశంసల వర్షం కురిపించారు. ఇతర దేశాల్లో ఎన్నో పెద్ద అవకాశాలు వచ్చినప్పటికీ వదులుకొని మన దేశం కోసం వారు పని చేస్తున్నారని కొనియాడారు.

**మానవ సహిత యాత్రల్లో ముందడుగు**

అంతరిక్ష కార్యకలాపాలు ఏవైనా సరే అవి మన భూమికి, మనుషులకు లబ్ధి చేకూర్చేలా ఉండాలని అజిత్ కృష్ణన్ అభిప్రాయపడ్డారు. అలా లేకపోతే అవి వ్యర్థమేనని ఉద్ఘాటించారు. మానవ సహిత అంతరిక్ష యాత్రల్లో భారత్ ముందడుగు వేస్తోందని పేర్కొన్నారు. అంతరిక్ష రంగంలో భారత్ మరెన్నో గొప్ప విజయాలు సాధించడానికి స్పేస్ సైంటిస్టులు, వ్యోమగాములు కలిసికట్టుగా పని చేయాలన్నారు. గత ఐదేళ్లలో ఎంతో సాధించామని, చంద్రుడిపైకి వెళ్లామని, డాకింగ్ ప్రక్రియను విజయవంతం చేశామని గుర్తుచేశారు. స్పేస్ సెక్టార్‌లో ఎన్నో స్టార్టప్‌లు వస్తున్నాయని చెప్పారు. అంతరిక్షంలో మన పరుగులు చూసి ఇతర దేశాలు అసూయ చెందుతున్నాయని వ్యాఖ్యానించారు. మన రోడ్‌మ్యాప్%–%2047 చాలా బలంగా ఉందన్నారు. అంతరిక్ష ప్రయోగాల్లో మనం ఇప్పటిదాకా సాధించింది తక్కువేమీ కాదని బాలకృష్ణన్ నాయర్ పేర్కొన్నారు.

# దిల్ ఖుష్ నగర్ బస్తీకి ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని జీడిమెట్ల బస్ డిపో దగ్గర ధర్నా

సీపీఎం మేడ్చల్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఐలాపురం రాజశేఖర్

**బాలానగర్, ఆగస్ట్ 23 (ప్రభాత సూర్య) :** కూకట్ పల్లి నియోజకవర్గం, బాలానగర్ డివిజన్ పరిధిలోని దిల్ ఖుష్ నగర్ ప్రజలకు రాకపోకలు సాగించేందుకు ఎలాంటి సౌకర్యం లేదని బస్తీ వాసులకు ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని జీడిమెట్ల బస్ డిపో ముందు భారతీ కమ్యూనిస్టు సీపీఐ(ఎం) పార్టీ ఆధ్వర్యంలో స్థానిక ప్రజలతో శనివారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం పార్టీ మేడ్చల్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఐలాపురం రాజశేఖర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా దిల్ ఖుష్ నగర్ కు వస్తున్న ఆర్టీసీ బస్సు సీసీ రోడ్ల పనుల నిర్మాణం నెపంతో ఆర్టీసీ బస్సు సౌకర్యాలను నిలిపివేశారని, బస్తీలలో ప్రస్తుతం సీసీ రోడ్ల పూర్తి చేసి సంవత్సర కాలం గడుస్తున్నా బస్తీకి మాత్రం ఆర్టీసీ బస్సు పునరుద్ధరించడంలో జీడిమెట్ల బస్ డిపో మేనేజర్ వైఫల్యం ఉందన్నారు. ఈ మేరకు బస్తీ ప్రజల సౌకర్యం కోసం జీడిమెట్ల బస్ డిపో మేనేజర్ బస్తీ వాసుల ప్రజలను దృష్టిలో ఉంచుకుని స్థానిక ప్రజలకు ఇబ్బందులు కలగకుండా వెంటనే ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో దిల్ ఖుష్ నగర్ ప్రజానీకాన్ని మహిళలను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన పోరాటం చేస్తామని సీపీఎం మేడ్చల్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఐలాపురం రాజశేఖర్ హెచ్చరించారు. గతంలో కూడా పోరాటం చేసి బస్సు సౌకర్యం కల్పించుకున్నామని, మరో పోరాటం చేసిన దిల్ ఖుష్ నగర్ కు బస్సు సౌకర్యం కల్పించే వరకు సీపీఎం పార్టీగా పోరాటాలు చేస్తూనే ఉంటుంధని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ బాలానగర్ మండల కమిటీ సభ్యురాలు ఎ. విజయ, మాధవీ లత, నూర్జాన్, స్వాతి తదితరులు పాల్గొన్నారు.




## శాగ చంద్రశేఖర్ రెడ్డికి ఎమ్మార్పీఎస్ చే ఘన సన్మానం



**చౌటుప్పల్.ఆగస్టు 23. ప్రభాత సూర్య :** చౌటుప్పల్ మండలం,పంతంగి గ్రామానికి చెందిన శాగ చంద్రశేఖర్ రెడ్డి బిజెపి పార్టీ నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన సందర్భంగా ఎమ్మార్పీఎస్ చౌటుప్పల్ మండల కమిటీ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ లింగస్వామి మాదిగ పాల్గొని బిజెపి పార్టీ నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షుడిగా ఎంపికైన శాగ చంద్రశేఖర్ రెడ్డిని శాలువతో పూలమాలలతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. శాగ చంద్రశేఖర్ రెడ్డి ఎంతోమంది నిరుపేద కుటుంబాలకు తమ వంతు సహాయ సహకారాలు అందిచారని అన్నారు. ఇలాంటి పదవులు భవిష్యత్తులో మరిన్నో అధిరోహించాలని పేద ప్రజలకు మరింత సేవ చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ చౌటుప్పల్ మండల అధ్యక్షులు బొడ్డు శ్రవణ్ కుమార్, మాదిగ జర్నలిస్టుపోరం యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు ఉదరి శ్యాంసుందర్, ఎమ్మార్పీఎస్ మున్సిపాలిటీ అధ్యక్షులు ఎర్ర శంకర్, మండల ఉపాధ్యక్షులు చీమకండ్ల శ్రీనివాస్, మాదిగ జర్నలిస్టుపఫోరం మండల అధ్యక్షులు ఆరుట్ల లింగస్వామి, తాళసింగారం గ్రామ శాఖ అధ్యక్షులు దొనకొండ కిరణ్, నాగారం గ్రామ శాఖ అధ్యక్షులు కుంటి గణేష్, పంతంగి గ్రామ శాఖ అధ్యక్షులు బోయ శ్రావణ్, నాయకులు బోయ సదానందం, అంబేద్కర్ యువజన సంఘం మాజీ మున్సిపాలిటీ అధ్యక్షులు బోదుల స్వామి తదితరులు పాల్గొన్నారు.

## రెడ్ జోన్ లో వ్యాపారాలు చేయకూడదు

-చౌటుప్పల్ మున్సిపల్ కమిషనర్ గుత్తా వెంకటరామిరెడ్డి




**చౌటుప్పల్.ఆగస్టు 23. ప్రభాత సూర్య** సర్వీస్ రోడ్ల వెంట ప్రమాదకరంగా గుర్తించబడిన రెడ్ జోన్ లో వ్యాపారాలు చేయడం ప్రమాదకరమని చౌటుప్పల్ మున్సిపల్ కమిషనర్ గుత్తా వెంకటరామిరెడ్డి తెలిపారు. శనివారం చౌటుప్పల్ పట్టణంలో మున్సిపల్ కమీషనర్ గుత్త వెంకట్రాంరెడ్డి , మున్సిపల్ సిబ్బందితో కలిసి వీధి వ్యాపారులు వ్యాపారం చేసే ప్రాంతాలను గ్రీన్ జోన్, అంబర్ జోన్, రెడ్ జోన్ లు గా విభజించారు. గతంలో వీధి వ్యాపారులకు గుర్తింపు కార్డులు ఇచ్చి, వ్యక్తిగతంగా 10,000/-,20,000/-,50000/- ఋణాలు ఇప్పించామని, ప్రస్తుతం వీధి వ్యాపారులను సంఘాలుగా చేయించి వారికి బ్యాంకు నుండి ఋణాలు ఇప్పిస్తామని చెప్పారు. ప్రమాదకరంగా గుర్తించబడిన రెడ్ జోన్ లో వ్యాపారం చేసే వారికి గ్రీన్ జోన్ లో స్థలం కేటాయిస్తామని, రెడ్ జోన్ లో వ్యాపారం చేయకూడదని రెడ్ జోన్ లో వ్యాపారం చేస్తే వ్యాపారులకు ప్రమాదాలు సంభవించే అవకాశం ఉంటుందని మున్సిపల్ కమిషనర్ వ్యాపారులకు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ అంజయ్య, శానిటేషన్ ఇన్స్పెక్టర్ హనుమాన్ ప్రసాద్ , టీఎంసీ కవిత, ఎన్విరాల్ మెంట్ ఇంజనీర్ రేణు కుమార్ , టౌన్ ప్లానింగ్ సెక్షన్ దనంత్, ఆర్పీలు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## వైన్స్ షాపుల్లో గౌడ్లకు 25 కోటా వెంటనే అమలు చేయాలి

మాజీ మంత్రి వి.శ్రీనివాస్ గౌడ్



హైదరాబాద్ సోమాజిగూడ ప్రెస్క్లబ్లో తెలంగాణ గౌడ్ కల్లుగీత సంఘాల సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో విస్తృత స్థాయి సమావేశం శనివారం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ మంత్రివర్యులు వి. శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ, "కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో గౌడ్ల మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి. ముఖ్యంగా వైన్స్ షాప్లలో గౌడ్లకు ఇచ్చిన హామీ ప్రకారం 15 రద్దు చేసి, కల్లుగీత సొసైటీలకు 25 వైన్స్ షాప్లను కేటాయించాలి" అని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మర్రిగూడ మాజీ ఎంపీపీ, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు అనంత రాజు గౌడ్ కూడా పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ "హైదరాబాద్లో కల్లుపై కుట్ర చేసి కల్లును మూసివేయడం సిగ్గుచేటు. తెలంగాణలో గత రెండు 1145 మంది గీతకార్మికులు ప్రాణాలు కోల్పోయారు. వారి కుటుంబాలకు ఎన్నికల సమయంలో హామీ ఇచ్చినట్టుగా ఒక్కో కుటుంబానికి రూ.10 లక్షల నష్టపరిహారం ప్రభుత్వం వెంటనే చెల్లించాలి" అని అన్నారు. అలాగే, "హైదరాబాద్లో మూసివేసిన కల్లు దుకాణాలను వెంటనే తిరిగి ప్రారంభించాలని, జనగామ జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న పేరు పెట్టాలని కూడా డిమాండ్ చేస్తున్నాం" అని తెలిపారు. వారి వ్యాఖ్యానంలో మరో ముఖ్యాంశం: "బిఆర్ఎస్ ప్రభుత్వం గౌడ్లకు 15 వైన్స్ కోటా ఇచ్చింది. కాంగ్రెస్ పార్టీ 25 ఇస్తామని హామీ ఇచ్చి ఇప్పుడు 15 అమలు చేస్తోంది. ఇది మోసం. వెంటనే 25 కోటాను కేటాయించాలని, గౌడ్లపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి" అని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో తెలంగాణ గౌడ్ కల్లుగీత సంఘాల సమన్వయ కమిటీ చైర్మన్ బాలగౌని బాలరాజు గౌడ్, గౌడ కల్లుగీత వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఐలి వెంకన్న గౌడ్, గౌడ ఐక్య సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు అంబాల నారాయణ గౌడ్, అఖిల భారత గౌడ్ సంఘం గ్రేటర్ హైదరాబాద్ ప్రధాన కార్యదర్శి బందారం అనిల్ గౌడ్, బీసీ సమైక్య అధ్యక్షులు ఎస్. దుర్గయ్య గౌడ్, జీబిఎన్ చీకటి ప్రభాకర్ గౌడ్, దామోదర్ గౌడ్, రాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## బతుకమ్మ కుంటలో ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి

ు కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్



**బాలానగర్, ఆగస్ట్ 23 (ప్రభాత సూర్య)** కూకట్ పల్లి నియోజకవర్గం మూసాపేట సర్కిల్ ఫతేనగర్ డివిజన్ వాల్మీకి నగర్ లో ఉన్న కొలను మహిళలు బతుకమ్మను వేసేందుకు వీలుగా అభివృద్ధి కొరకు శనివారం జీహెచ్ఎంసీ ఏఈ రాధాకృష్ణ, స్థానికులతో కలిసి కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ పర్యవేక్షించారు. ఈ నేపథ్యంలో స్థానికుల వినతి మేరకు బతుకమ్మ కుంటను మహిళలు బతుకమ్మలు వేయడానికి మూడు వైపులా మెట్లని ఏర్పాటు చేసి సుందరికరించాలని స్థానికులు, మహిళలు కార్పొరేటర్ సతీష్ గౌడ్ ను కోరారు. అందుకు వెంటనే స్పందించిన కార్పొరేటర్ అక్కడే ఉన్న జీహెచ్ఎంసీ ఏఈ రాధాకృష్ణను అంచనాలు తయారు చేయమని ఆదేశించారు. అదేవిధంగా రోడ్ల మరమ్మతులు కూడా చేపట్టాలని స్థానికులు కోరడంతో అతి త్వరలో రోడ్ల నిర్మాణం, మరమ్మతులు పూర్తి చేస్తామని స్థానికులకు హామీ ఇచ్చారు. ముఖ్యంగా బతుకమ్మ రోడ్డులో పారిశుధ్య నిర్వహణ పనులు చేపట్టి సమీపంలోని నాలా వద్ద మహిళలు, చిన్నారులపై భద్రతలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శివాలయం చైర్మన్ నర్సింగ్ రావు ముదిరాజ్, వరహస్వామి, డివిజన్ అధ్యక్షుడు కంచి బిక్షపతి, రాము ముదిరాజ్, రాజ్ కుమార్, చందు, మల్లికార్జున్, నాగరాజ్, ప్రవీణ్, శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

## మందకృష్ణ మాదిగ పోరాటానికి ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న

రాజకీయ జెపిసీ శేరిలింగంపల్లి నాయకుల మద్దతు




**శేరిలింగంపల్లి ప్రభాత సూర్య :** పెరేడ్ గ్రౌండ్ లో వికలాంగులు, వృద్ధులు, వితంతువుల ఫించన్ లు పెంచాలని డిమాండ్ చేస్తూ, సెప్టెంబర్ 9న హైదరాబాద్ పేరేడ్ గ్రౌండ్లో జరగబోయే మహాగర్జన సభను విజయవంతం చేయాలని పద్మశ్రీ మందకృష్ణ మాదిగ చేస్తున్న పిలుపుకు విస్తృత మద్దతు లభిస్తోంది. శేరిలింగంపల్లి ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న రాజకీయ జేపీసీ అధ్యక్షులు బండారి రమేష్ యాదవ్ మాట్లాడుతూ.. మందకృష్ణ మాదిగ గళం వెనుక ఉన్నది బలహీన వర్గాల ఆత్మగౌరవం. అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన చేస్తున్న నిరంతర పోరాటానికి ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, రాజకీయ జెపీసీ సంపూర్ణ మద్దతు ఇస్తున్నాం అన్నారు. అదే విధంగా రాజకీయ జెపీసీ నాయకులు కూడా ఈ పోరాటాన్ని బలపరుస్తూ, సెప్టెంబర్ 9 మహాగర్జన విజయవంతం కావాలని పిలుపునిచ్చారు. పెన్షన్ పొందుతున్నా, పొందక పోయినా అందరూ ఒకటిగా మహాగర్జన సభలో పాల్గొని తమ హక్కు కోసం గళం వినిపించాలి అని పిలుపునిచ్చారు. మొత్తం మీద, మందకృష్ణ మాదిగ చేపట్టిన ఈ పోరాటానికి ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, రాజకీయ జెపీసీ, శేరిలింగంపల్లి నాయకుల బలమైన మద్దతు లభించడం విశేషం అని ఏంఆర్ పిఎస్ శేరిలింగంపల్లి ఇంచార్జి శామ్లెట్ గణేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణ, నర్సింగ్, లలిత రాణి, విజయ లక్ష్మి, సంగమ్మ, వాసుకి, బాచుపల్లి బాలరాజు, రాయదుర్గం గణేష్ మాదిగ, హైదర్ నగర్ భూపతి బిసి జేఏసీ సభ్యులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యా వెంకట్ ను ప్రమర్శించిన ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ



**కూకట్ పల్లి, ఆగస్ట్ 23 (ప్రభాత సూర్య) :** సీనియర్ పాత్రికేయులు విద్యా వెంకట్ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి కూకట్పల్లి రాందేవ్ రావు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలియగానే శేర్లింగంపల్లి ఎమ్మెల్యే, పీఏసీ చైర్మన్ అరికెపూడి గాంధీ, కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ తో కలిసి హాస్పిటల్ కి వెళ్లి విద్యా వెంకట్ ను పరామర్శించారు. ఈ సందర్భంగా పీఏసీ చైర్మన్ గాంధీ మాట్లాడుతూ ప్రమాదం జరిగిన తీరు, ప్రస్తుతం జరుగుతున్న చికిత్స విధానం గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. అత్యాధునిక వైద్య సదుపాయాలను వినియోగించి, మెరుగైన వైద్యం అందించి వెంకట్ త్వరగా కోలుకునే విధంగా చూడాలని వైద్యులను కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ యోబ్, నాయకులు జనంపల్లి పురెందర్ రెడ్డి, ఆనంద్, పాత్రికేయ మిత్రులు రాహుల్, హరి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళ పోలీస్ సిబ్బంది,




**నల్గొండ ఆగస్టు 23 ప్రభాత సూర్య** పురుష సిబ్బందితో సమానంగా ప్రజల్లోకి వెళ్లి విధులు నిర్వర్తించే సమయంలో వారికి ఎదురయ్యే సమస్యలను ధైర్యంగా ఎదుర్కొనటకు గాను వారిలో ఆత్మ విశ్వాసం,ధైర్య కలిగించడానికి జిల్లా పోలీసు కార్యాలయంలో వారం రోజుల పాటు సెల్ఫ్ డిఫెన్స్ శిక్షణా ఇవ్వడం జరిగింది. ఈ రోజు ముగింపు కార్యక్రమానికి జిల్లా ఎస్పీ హాజరై మాట్లాడుతూ పోలీసు శాఖలో విధి నిర్వహణలో నిత్యం అనేక రకాల విధులు క్రైమ్ సంబంధిత, నేర పరిశోధన, బ్లూ క్లోట్స్, నైట్ పెట్రోలింగ్,బందోబస్తులు, డ్రంక్ అండ్ డ్రైవ్, నేరస్థులను పట్టుబడి చేయడం లాంటి విధులు నిర్వర్తించాల్సి వస్తుంది. ఈ క్రమంలో అనేక సమస్యలు ఎదురవుతాయని,అలాంటపుడు మహిళ సిబ్బంది ధైర్యంగా ఎదుర్కొనుటకు ఈ శిక్షణలో నేర్చుకున్న మెలకువలు ఎంతో దోహదపడతాయని అన్నారు. ఈ శిక్షణ ద్వారా వారిలో ఆత్మసైర్యం కలిగి నేర నియంత్రణ,శాంతి భద్రతలు పరిరక్షణకు అన్ని రకాల విధులు నిర్వర్తించడానికి సిద్ధంగా చేయడం జరిగిందని అన్నారు. అలాగే ఈ శిక్షణలో నేర్చుకున్న మెలకువలు ఎల్లప్పుడు సాధన చేయాలని మహిళ సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ మౌనిక ఐపీఎస్, ఎస్.బి సిఐ రాము, మహిళా పోలీసు స్టేషన్ సీఐ కరుణాకర్, ఆర్.ఐ సంతోష్, మహిళా ఎస్. ఐలు మరియు మహిళా పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రీన్ గ్రోవ్ లో జాతీయ అంతరిక్ష దినోత్సవ వేడుకలు




**చౌటుప్పల్.ఆగస్టు 23. ప్రభాత సూర్య :** చౌటుప్పల్ పట్టణ కేంద్రం లోని గ్రీన్ గ్రోవ్ పాఠశాలలో శనివారం జాతీయ అంతరిక్ష దినోత్సవ వేడుకలను పాఠశాల చైర్ పర్సన్ బండి వీణ అనిల్ కుమార్ రెడ్డి పర్యవేక్షణలో ఘనంగా నిర్వహించారు. చంద్రుడి దక్షిణ ధ్రువం దగ్గర ఆగస్టు 23, 2023 న చంద్రయాన్ -3 విక్రమ్ ల్యాండర్ ను దింపిన ఘనత భారతదేశానికి దక్కిందని పాఠశాల చైర్ పర్సన్ బండి వీణ అనిల్ కుమార్ రెడ్డి విద్యార్థులకు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ రకాల రాకెట్ల నమూనాలను, విక్రం ల్యాండర్ నమూనాలను, సోలార్ సిస్టం తయారు చేయడంతో పాటు వాటి పనితీరును చక్కగా ప్రదర్శించి అందరిని అబ్బురపరిచారు. ఆస్ట్రోనాట్స్ వేషధారణలో విచ్చేసిన విద్యార్థులు అలరించారు. అదేవిధంగా జాతీయ అంతరిక్ష దినోత్సవం పురస్కరించుకొని విద్యార్థిని విద్యార్థులకు వ్యాసరచన, డ్రాయింగ్ కాంపిటీషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్పర్సన్ శ్రీ బండి వీణా అనిల్ కుమార్ రెడ్డి గారు మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాల వల్ల విద్యార్థులు స్ఫూర్తి పొందుతారని, అంతరిక్ష పరిశోధనలపై అవగాహన కలుగుతుందని, భారత కీర్తి ప్రతిష్టలు తెలియవస్తాయని పేర్కొన్నారు. పాఠశాల డైరెక్టర్ లక్ష్మి విద్యార్థుల ప్రతిభను కొనియాడారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఆకలి తీరుస్తున్న హెూప్ ఫౌండేషన్ కొండ విజయ్ కుమార్

146 వారాల పాటు నిరంతర అన్నదానం..



**శేరిలింగంపల్లి ప్రభాత సూర్య :** ఆకలితో ఉన్న వారికి అన్నం పెట్టడం ఒక గొప్ప సేవ. చందానగర్లో హెూప్ ఫౌండేషన్ ఆధ్వర్యం లో అన్నదన కార్యక్రమం నిరంతరంగా చేస్తూ వస్తోంది. శనివారం, ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమం 146వ వారాన్ని పూర్తి చేసుకుంది. ఈ ఒక్క రోజు సుమారు 2000 మంది పేదలు, నిత్యం కష్టపడి బతుకుతున్న కూలీలు కడుపునిండా భోజనం చేశారు. ప్రతి శనివారం ఉచిత భోజనం అందజేయడం పట్ల స్థానికులు, కూలీలు సంతోషం వ్యక్తం చేశారు. 'రోజంతా కష్టపడితేగానీ పూట గడవదు. కానీ ప్రతి వారం ఇక్కడ ఉచితంగా భోజనం దొరుకుతోంది. ఇది మాకు గొప్ప ఊరట' అని ఒక కూలీ భావోద్వేగంతో చెప్పారు. ఆకలితో అలమటిస్తున్న ఎందరో జీవితాల్లో హెూప్ ఫౌండేషన్ ఒక 'ఆశ'నింపింది. ఈ కార్యక్రమంపై స్థానికులు కూడా ప్రశంసలు కురిపించారు. 'ఏ ఆర్భాటాలు లేకుండా, నిశ్శబ్దంగా తమ సేవలను కొనసాగిస్తున్న హెూప్ ఫౌండేషన్ చైర్మన్ కొండ విజయ్ కుమార్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమం లో హెూప్ ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నల్గొండలో అట్టహాసంగా ఈశా గ్రామోత్సవం వేడుకలు

**నల్గొండ ఆగస్టు 23 ప్రభాత సూర్య** నల్గొండలోని మేకల అభినవ్ అవుట్ డోర్ స్టేడియంలో శనివారం 17వ ఈశా గ్రామోత్సవం అట్టహాసంగా జరిగింది. ఈశా ఫౌండేషన్ వారు ఆగస్ట్ 23న నిర్వహించిన ఈ క్రీడా పోటీల్లో పురుషుల వాలీబాల్‌లో 15 జట్లు, మహిళల త్రోబాల్‌లో 10 జట్లు పాల్గొన్నాయి. ఈ కార్యక్రమానికి నల్గొండ జిల్లా అదనపు ఎస్పీ శ్రీ జి. రమేష్ ముఖ్య అతిధిగా విచ్చేసారు. డి వై ఎస్ ఓ శ్రీ అక్బర్ అలీ లయన్స్ క్లబ్ వైస్ గవర్నర్ శ్రీ కె. సతీష్ , కేబినెట్ సెక్రెటరీ రామకృష్ణ సెక్రెటరీ శ్రీమతి విమల , సెక్రెటరీ శ్రీమతి కవిత గారు, సెక్రెటరీ శ్రీ శ్రీనివాస్ , సెక్రటరీ వెంకట్ రామ్ రెడ్డి కూడా ఈ కార్యక్రమానికి విచ్చేసి ఆటగాళ్ళను ఉత్తేజపరిచారు. 2004లో సద్గురు ప్రారంభించిన ఈశా గ్రామోత్సవం, గ్రామీణ భారతదేశ స్ఫూర్తిని పునరుజ్జీవింప జేయడానికి ఉద్దేశించినది. సద్గురు ఇంకా వేలాది మంది సమక్షంలో ఫైనల్ ఈవెంట్ ఈ ఏడాది సెప్టెంబర్ 21న ఈశా యోగా సెంటర్, కోయంబత్తూరులోని ఆదియోగి వద్ద జరగనుంది. విజేత జట్లకు ఈశా రిజువినేషన్ ట్రోఫీ ఇంకా నగదు బహుమతులు – వాలీబాల్ పురుషులు: రూ. 5 లక్షలు, త్రోబాల్ మహిళలు: రూ. 5 లక్షలు. మొత్తంగా కోటి రూపాయలకు పైగా నగదు బహుమతులు ఉంటాయి అందజేస్తారని నిర్వాహకులు తెలిపారు



## పార్క్ స్థలాన్ని కాపాడిన హైడ్రా



**తుర్కయంజాల్,ఆగస్టు 23, ప్రభాత సూర్య:** రంగారెడ్డి జిల్లా తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని 21వ వార్డ్ శ్రీ సూర్య సాయి నగర్ కాలనీలో సర్వేనెంబర్ 201లోని 482 గజాల పార్కు స్థలంలోని ఆక్రమణలను హైడ్రా ఇన్స్పెక్టర్ తిరుమలేశ్ సిబ్బందితో కలిసి కూల్చివేతలు చేపట్టారు. 201 సర్వే నెంబర్ లో 283, 284 ప్లాట్లు తుర్కయంజాల్ మున్సిపాలిటీ పై 2018 సంవత్సరంలో రిజిస్ట్రేషన్ అయిందని హైడ్రా అధికారులు తెలిపారు. అనంతరం 482 గజాల పార్కు స్థలం తుర్కయంజాల్ మున్సిపాలిటీ కి సంబంధించిందని మున్సిపల్ అధికారులు బోర్డు ను పాతారు. పార్క్ స్థలాన్ని కాపాడినందుకు శ్రీ సూర్య సాయి నగర్ కాలనీవాసులు సీఎం రేవంత్ రెడ్డికి, హైడ్రా అధికారులకు, మున్సిపల్ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదిభట్ల సీఐ రవి కుమార్, ఎస్ఐ నోయల్ రాజ్, హైడ్రా సిబ్బంది,మున్సిపల్ సిబ్బంది శ్రీధర్ రెడ్డి,రాజు,తదితరులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ సుధాకర్ రెడ్డి కి జోహార్లు....

చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు
అర్పించిన జిల్లా కౌన్సిల్ సభ్యులు



**ప్రభాత సూర్య ప్రతినిధి, (మర్రిగూడ):**లినల్గొండ జిల్లా మర్రిగూడ మండల జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ పార్లమెంట్ సభ్యులు కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి వృద్ధాప్య అనారోగ్య కారణాలతో శుక్రవారం రాత్రి 10 గంటలకు తుది శ్వాస విడిచినారు.. ఈ సందర్భంగా శనివారం మర్రిగూడ మండల కేంద్రంలో సుధాకర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన జిల్లా కౌన్సిల్ సభ్యులు ఈదుల బిక్షం రెడ్డి, మండల కన్వీనర్ బుర్ర శేఖరు, కార్యవర్గ సభ్యులు జక్కల అంజయ్య, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు జిల్లా బాలకిషన్, కొట్టాల గ్రామ శాఖ కలెక్టర్ లింగయ్య, మర్రిగూడ గ్రామ శాఖ నజీర్ , ఈద మారయ్య తదితరులు పాల్గొని జోహార్లు అర్పించినారు...

## ఆగస్టు 26 లోపు టిఎంఆర్ జూనియర్ కళాశాలలో ప్రవేశానికి దరఖాస్తు చేసుకోవాలి

-మైనారిటీ ప్రాంతీయ సమన్వయ అధికారి అరుణ కుమారి

**ఖమ్మం( సూర్య ప్రతినిధి)** ఆగస్టు 26 లోపు మైనారిటీ అభ్యర్థులు ఉమ్మడి జిల్లాలోని టిఎంఆర్ జూనియర్ కళాశాలలో ప్రవేశానికి దరఖాస్తు చేసుకోవాలని మైనారిటీ ప్రాంతీయ సమన్వయ అధికారి ఎంజె అరుణ కుమారి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హత ఆసక్తి గల మైనార్టీ (ముస్లింలు క్రైస్తవులు పార్సీలు జైనులు సిక్కుల) విద్యార్థుల నుంచి ఖమ్మం ఉమ్మడి జిల్లా లోని టిఎంఆర్ జూనియర్ కళాశాలలో ప్రవేశానికి ఆఫ్లైన్ దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని తెలిపారు.ఎంపీసీ/బైపీసీ గ్రూపులలో ఖమ్మం ఉమ్మడి జిల్లాలో మొదటి సంవత్సరం ఇంటర్మీడియేట్ చదువుతున్న విద్యార్థులు టిఎంఆర్ జూనియర్ కళాశాలలో ప్రవేశానికి అర్హులని ఆసక్తి గలవారు తమ దరఖాస్తులను ఆగస్టు 26 లోపు సమర్పించాలని ప్రవేశ పరీక్ష ఆగస్టు 29న జరుగుతుందని అన్నారు. టిఎంఆర్ జూనియర్ కళాశాల వివరాల కోసం విద్యార్థులు ఖమ్మం బాలికలు సిఓఈ కేంద్రం కొత్తగూడెం బాలురు సిఓఈ కేంద్రం ఫోన్ నెంబర్ లు 9154365017, 7893116918 నందు సంప్రదించాలని మైనారిటీ ప్రాంతీయ సమన్వయ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు

# ఆశతో కాదు ఆశయంతో వచ్చిన





నా నియోజకవర్గంలో అన్ని గ్రామాలు అభివృద్ధి నా లక్ష్యం
ఇల్లు ఇచ్చే మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దత్తత నియోజకవర్గం వనపర్తి

**వనపర్తి ప్రభాత సూర్య ప్రతినిధి..** వనపర్తి నియోజకవర్గానికి మరో 3500 ఇందిరమ్మ ఇండ్ల మంజూరీకి వినతి తెలంగాణ రాష్ట్రంలో నేడు పనుల జాతర కార్యక్రమం కొనసాగుతుందని అందులో భాగంగానే పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు నిర్వహిస్తున్నామని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు శనివారం నియోజకవర్గ పరిధిలోని పెద్దమందడి, వనపర్తి, శ్రీరంగాపురం మండలాల్లో పర్యటించిన ఆయన గ్రామపంచాయతీ కార్యాలయాలను ప్రారంభించి, అంగన్వాడి నూతన భవన నిర్మాణాలకు శంకుస్థాపనలు చేశారు ముందుగా పెద్దమందడి మండల బుగ్గపల్లి తండాలో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించారు నేడు తండాలను గ్రామపంచాయతీలుగా గుర్తించి వాటి పరిపాలన సౌలభ్యం కోసం నూతన గ్రామపంచాయతీ భవనాలను ఏర్పాటు చేయించామని ఎమ్మెల్యే పేర్కొన్నారు అనంతరం వెల్టూరు గ్రామంలో నూతనంగా నిర్మించిన అంగన్వాడీ భవనాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సమావేశంలో అడ్డాకల్ మండల పరిధిలో బలిజిపల్లి, కన్మనూర్, చిన్న మునగాళ్ చేడు, పెద్ద మునగాలచేడ్, మూసాపేట్ మండలంలోని మహమ్మద్దుసేన్ పల్లి గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు రేషన్ కార్డులు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఆయన పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వనపర్తి నియోజకవర్గాన్ని దత్తత తీసుకున్నారని ఈ క్రమంలోనే వనపర్తి నియోజకవర్గానికి అదనంగా మరో 3500 ఇండ్లు అదనంగా కావాలని కోరగా అందుకు ఆయన సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యే తెలిపారు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు , సన్న బియ్యం, ఉచిత కరెంటు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, వడ్డీ లేని రుణాలు, రైతు రుణమాఫీ, రైతు భరోసా లాంటి అనేక పథకాలను ప్రవేశపెట్టిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు అనంతరం స్కూల్ తాండ లో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ కార్యాలయ భవనాన్ని ఆయన ప్రారంభించారు అమ్మపల్లి గ్రామంలో నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి అంగన్వాడి భవన నిర్మాణానికి శంకుస్థాపనలు చేశారు వనపర్తి మండలం పెద్దగూడెం గ్రామంలో ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్మెంట్ యూనిట్ నిర్మాణానికి భూమి పూజ చేశారు అనంతరం పెద్దగూడెం తండాలో నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు అనంతరం నాచహళ్లి గ్రామంలో నూతన అంగన్వాడి భవన నిర్మాణానికి శంకుస్థాపనలు చేశారు శ్రీరంగాపురం మండలం నాగసాని పల్లి గ్రామంలో నూతన ఇందిరమ్మ ఇంటిని నిర్మించు కొన్న గొల్లవాల గోవిందమ్మ గృహప్రవేశానికి హాజరైన ఎమ్మెల్యే దంపతులిద్దరికీ నూతన వస్త్రాలను అందించి అభినందనలు తెలియజేశారు ఈ సందర్భంగా ఇంటి యజమాని కురుమూర్తి మాట్లాడుతూ సొంత ఇంటిని నిర్మించుకోవాలని ఏళ్ల తెరపడి ఎదురుచూసిన నిర్మించుకోలేకపోయామని నేడు ఇందిరమ్మ రాజ్యంలో మా సొంత ఇంటి కల నెరవేరిందని ఆయన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి శాసనసభ్యులు మేఘా రెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు కార్యక్రమంలో పెద్దమందడి మండలం వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఉపాధ్యక్షులు రామకృష్ణారెడ్డి, మాజీ జెడ్పిటిసిలు వెంకటస్వామి,రమేష్ గౌడ్, వనపర్తి జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వాకిటి ఆదిత్య, మాజీ ఎంపీపీ రఘు ప్రసాద్, మణిగిల్ల తిరుపతిరెడ్డి, నాయకులు సాయి చరణ్ రెడ్డి , వెంకటేశ్వర్ రెడ్డి, రమేష్ యాదవ్, శ్రీనివాస్ రెడ్డి, గట్టు యాదవ్, గోపాల్ నాయక్ ఆంజనేయులు, నాయక్, మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు వనపర్తి మండల మాజీ ఎంపీపీ కిచ్చారెడ్డి, శంకర్ నాయక్, వాల్య నాయక్, చంద్రశేఖర్ రెడ్డి, పెబ్బేరు మార్కెట్ యార్డ్ అధ్యక్షురాలు ప్రమోదిని రెడ్డి, ఉపాధ్యక్షులు విజయవర్ధన్ రెడ్డి, శ్రీహరి రాజు, దయాకర్ రెడ్డి, రంజిత్ కుమార్, యుగేందర్ రెడ్డి, బీరం రాజశేఖర్ రెడ్డి, వెంకటయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారులిబి

# సురవరం మరణం ప్రజాస్వామ్య ఉద్యమాలకు తీరని లోటు

సీపీఐ జిల్లా కార్యవర్గ
సభ్యులు పల్లె శేఖర్ రెడ్డి




**చౌటుప్పల్. ఆగస్టు 23. ప్రభాత సూర్య :** ప్రముఖ కమ్యూనిస్టు అగ్రనేత, సీపీఐ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి, నల్లగొండ మాజీ ఎంపీ సురవరం సుధాకర్ రెడ్డి మరణం దేశ వామపక్ష, ప్రజాస్వామ్య, లౌకిక ఉద్యమాలకు తీరని లోటని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పల్లె శేఖర్ రెడ్డి అన్నారు.చౌటుప్పల్ మండల కేంద్రంలో సీపీఐ ఆధ్వర్యంలో, బస్టాండ్ ఎదురుగా కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా శనివారం నివాళు లర్పించారు, ఈ సందర్భంగా శేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. ఏఐఎస్ఎఫ్ విద్యార్థి ఉద్యమాలతో మొదలైన ఆయన రాజకీయ ప్రయాణం సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి వరకు ఎక్కడ రాజీ పడకుండా మిలిటెంట్ ఉద్యమాలను రూపొందించడంతో పాటు భారత దేశ వ్యాపితంగా సీపీఐ పార్టీ ప్రజాపోరాటాలను విస్తృతం చేసారని తెలిపారు.2012 నుండి 2019 వరకు జాతీయ కార్యదర్శిగా దేశ రాజకీయాల్లో తనదైన ముద్ర వేశారని, నల్లగొండ పార్లమెంట్ సభ్యునిగా1998,2004 సంవత్సరాలలో 2 పర్యాయాలు ఈ ప్రాంత ప్రజల సమస్యలతో పాటు, దేశంలో ముఖ్యమైన చట్టాలను రూపొందించడంలో సురవరం క్రియాశీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు. ముఖ్యంగా ఉపాధి హామీ చట్టం, సమాచార హక్కు చట్టం కోసం పార్లమెంట్ లో కొట్లాడి సాధించిన గొప్ప వ్యక్తి అన్నారు.నల్లగొండ జిల్లాలో ఫ్లోరైడ్ సమస్య పరిష్కారం కోసం జాతీయ స్థాయిలో ఉద్యమం నిర్వహించారని, ఆయన ఎంపీ గా ఉన్న సమయంలో డిండి,నక్కలగండి ఎత్తిపోతల సాధన కోసం పాదయాత్ర చేశారన్నారు. అలాంటి నాయకుడు నేడు మనమధ్య లేకపోడం సీపీఐ పార్టీకి, కమ్యూనిస్ట్ ఉద్యమానికి తీరని లోటని వారి స్ఫూర్తిని భావితరాలకు అందేలా అందరు కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఐ మున్సిపాలిటీ కార్యదర్శి పగిల్ల మోహన్ రెడ్డి, ఏఐవైఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కొండూరి వెంకటేష్,టంగుటూరు రాములు, రొండి నర్సింహా, సుధాకర్, దాసరి అంజయ్య, బోయ మంకులు, నీళ్ల బిక్షపతి, రహమాన్, బేధారకోట యాదయ్య, గంగన బోయిన నర్సింహా, ఉబ్బు దర్శన్, మేడి మహేష్, కే ఈశ్వర్, స్వామి, ఆరుట్ల బాబు, బి యాదయ్య, తిరిగి సంజీవ తదితరులు పాల్గొన్నారు.

## మాకు న్యాయం చేయాలని బాధితులు

సర్వేనెంబర్ 159, 201 సర్వే చేసి పార్క్ స్థలం తీసుకోవాలంటున్న బాధితులు



**తుర్కయంజాల్,ఆగస్టు 23,ప్రభాత సూర్య:** తుర్కయంజాల్ రెవెన్యూ పరిధి సర్వే నెంబర్ 159లో పార్కు స్థలం పేరుతో హైడ్రా అధికారులు కూల్చివేతలు చేపట్టడాన్ని భూ బాధితులు తప్పుపట్టారు. 21వ వార్డు పరిధి సూర్యసాయి నగర్ కాలనీలోని సర్వే నెంబర్ 201లో పార్కు స్థలం కబ్జా అయిందని స్థానికులు హైడ్రా అధికారులకు ఫిర్యాదు చేశారని గుర్తు చేశారు. ఈ క్రమంలో చర్యలకు శ్రీకారం చుట్టిన హైడ్రా సిబ్బంది సర్వే నెంబర్ 159లో ఉన్న నిర్మాణాలను కూల్చివేశారని మండిపడ్డారు. పార్కు స్థలం కబ్జాకు గురైనది ఒక సర్వే నెంబర్‌లో అయితే మరో సర్వే నెంబర్‌లోని నిర్మాణాలను కూల్చివేయడం ఎంతవరకు సమంజసమని వారు ప్రశ్నించారు. గతం నుంచి ఈ వివాదం నడుస్తోందని, ఇదివరకే ఏడీ సర్వే చేయించినట్లు తెలిపారు. హైడ్రా అధికారులు ఇప్పటికైనా సరైన విచారణ జరపాలని విన్నవించారు. హైడ్రా అధికారులు మరోసారి ఏడీ సర్వే చేపట్టి నిజనిర్ధారణ చేయాలన్నారు. ఏడీ సర్వే ఎలా వచ్చినా తాము అంగీకరిస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో స్థానికులు కొత్తకుర్మ కుమార్, కొత్తకుర్మ సూరమ్మ, కొత్తకుర్మ జంగయ్య, కొత్తకుర్మ పద్మమ్మ, కొత్తకుర్మ మల్లేష్, కొత్తకుర్మ పోచయ్య, కొత్తకుర్మ వెంకటేష్, కొత్తకుర్మ కృష్ణ, కొత్తకుర్మ బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబాలకి ఈ ఎల్ వి ఫౌండేషన్ ద్వారా నిత్యావసర సరుకుల పంపిణి




**గట్టుప్పల్ ఆగస్టు 23: ప్రభాత సూర్య:** ఈ ఎల్ వి ఫౌండేషన్ చైర్మన్ ఈ భాస్కర్ పుట్టినరోజు సందర్భంగా గట్టుప్పల్ మండలంలోని గ్రామంలో నిరుదపేదల ఇంటికి సరిపడా నిత్యవసర సరుకులు తన వంతుగా సహాయం చేశారు, గట్టుప్పల్ మండలంలోని యూత్ కమిటీ మెంబర్స్ అందరూ కలిసి ఇంటింటికి వెళ్లి వికలాంగులకు, గ్రామ పంచాయతీ కార్మికులకు, నిరుపేద కుటుంబాలకు నిత్యవసర సరుకులు ఇవ్వడం జరిగింది, భవిష్యత్తు లో కూడా పేదలకు ఏ ఆపద వొచ్చిన అండగా ఉంటాం అని హామీ ఇవ్వడం జరిగింది, ఈ కార్యక్రమం లో, కమిటీ మెంబర్స్ పెద్దగోని నాగరాజు, చిలువేరు చంద్రశేఖర్, పెద్దగోని మనోజ్, మాదగాని సందీప్, మండల శ్రవణ్ ఖమ్మం భాను ప్రసాద్,భీమగాని అజయ్, కుమార్,మామిడాల శ్రీను, మరియు తదితరులు పాల్గొన్నారు.

## బత్తుల శ్రవణ్ కుమార్ అకాల మరణం బాధాకరం




**చౌటుప్పల్.ఆగస్టు 23. ప్రభాత సూర్య :** చౌటుప్పల్ మండలం ధర్మాజీగూడెం గ్రామానికి చెందిన మాజీ ఉప సర్పంచ్, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బత్తుల శ్రీహరి పెద్ద కుమారుడు స్వర్గీయ బత్తుల శ్రవణ్ కుమార్ అకాల మరణం పొందినందున శనివారం వారి నివాసంలో వారి కుటుంబ సభ్యులను వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి పరామర్శించారు. బత్తుల శ్రవణ్ కుమార్ అకాల మరణం కలచివేసిందన్నారు. ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు బోయ దేవేందర్ , మాజీ కౌన్సిలర్ కొయ్యడ సైదులు గౌడ్ , మాజీ సర్పంచ్ శ్రీ పాశం సంజయ్ బాబు, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాచకొండ భార్గవ్, నాయకులు ఉదరి శంకర్ , జువ్వి నరసింహ, ఊదరీ శ్రీనివాస్, ఐతరాజు లింగస్వామి, గోపన బోయిన మహేష్ యాదవ్, పాశం రాజేష్ ముదిరాజ్, ఎంగలి భీమిరెడ్డి, నరసింహ చారి, ఉదరీ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## వినాయక మండపానికి పోలీసులు అనుమతి తప్పనిసరి

డీజే ఏర్పాటుకు ఎటువంటి అనుమతులు లేవు
ఉత్సవ కమిటీ సభ్యులు పోలీసు వారికి సహకరించాలి
చట్టాన్ని అతిక్రమించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని
సర్కిల్ ఇన్స్పెక్టర్ డి. రాజు



**ప్రభాత సూర్య ప్రతినిధి, (మర్రిగూడ):** మండల పరిధిలో 18 గ్రామ పంచాయతీలలో గణేష్ మండపాలను ఏర్పాటు చేయాలనుకునే ప్రతి ఒక్కరూ ముందుగా పోలీస్ శాఖ అనుమతి తప్పనిసరిగా పొందాలని నాంపల్లి సీఐ డీ. రాజు స్పష్టం చేశారు. గణేష్ ఉత్సవాల సందర్భంగా నల్గొండ జిల్లా మర్రిగూడ మండలం పోలీస్ స్టేషన్ లో ఎస్సై కృష్ణారెడ్డి తో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన ఉత్సవ కమిటీ సభ్యులకు, గ్రామాల ప్రజలకు పలు సూచనలు చేస్తూ మాట్లాడారు.. స్థలదాత అంగీకార పత్రం, విద్యుత్ శాఖ అనుమతి పత్రాలు తప్పనిసరిగా పోలీస్ శాఖకు సమర్పించాలన్నారు. వినాయక మండపాల వద్ద డిజె సౌండ్ కు అనుమతి లేదని, ప్రజలంతా నియమ నిబంధనలను గౌరవిస్తూ పోలీస్ శాఖను సంప్రదించి మాత్రమే మండపాలు ఏర్పాటు చేయాలని సిఐ డి. రాజు కోరారు. చట్టాన్ని అతిక్రమించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

# రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవండి

-బ్రహ్మకుమారిస్ ఆధ్వర్యంలో ప్రతిభ ఒకేషనల్ కళాశాలలో రక్తదాన శిబిరం ఏర్పాటు...
-చౌటుప్పల్ సీఐ మన్మధ కుమార్

**చౌటుప్పల్.ఆగస్టు 23. ప్రభాత సూర్య :** రోడ్డు ప్రమాదాలు, అత్యవసర సమయాల్లో క్షతగాత్రులకు రక్తం అవసరం అవుతున్న నేపథ్యంలో అటువంటి వారికి ప్రతి ఒక్కరు రక్తదానం చేసి ప్రాణాలను కాపాడాలని చౌటుప్పల్ సిఐ మన్మధ కుమార్ తెలిపారు. శనివారం పురపాలక కేంద్రం గాంధీ పార్క్ వద్ద ఉన్న ప్రతిభ ఒకేషనల్ కళాశాలలో బ్రహ్మకుమారిస్ ఆధ్వర్యంలో ప్రజాపిత బ్రహ్మకుమారి ఈశ్వరీయ విశ్వవిద్యాలయం యొక్క పూర్వపు చీఫ్ ప్రకాష్ మణి దాదీ 18వ పుణ్య తిథి సందర్భంగా ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరం కార్యక్రమంలో చౌటుప్పల్ సిఐ మన్మధ కుమార్ పాల్గొని వారి చేతుల మీదుగా ప్రారంభించారు.





అనంతరం వారు మాట్లాడుతూ... రక్తదానం చేయడం ద్వారా ఆపదలో ఉన్న ఎంతోమంది ప్రాణాలను కాపాడవచ్చునని తెలిపారు.రక్తదానం చేసిన వారికి ప్రశంసా పత్రాలు అందజేసి వారిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో సబ్ ఇన్స్పెక్టర్ విజయ్ భార్గవ్, బ్రహ్మ కుమారిస్ సెంటర్ ఇన్చార్జ్ స్వర్ణలత, కళాశాల కరస్పాండెంట్ సిలివేరు ధనలక్ష్మి, ప్రిన్సిపాల్ సిలివేరు శ్రీనివాస్, అధ్యాపక బృందం, వాలంటరీస్ లక్ష్మి,మురళి, సుధాకర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలి

సైబర్ నేరాల కట్టడికి అప్రమత్తత ఒకటే మార్గం...
విద్యార్థి దశలోనే, బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలి..
చౌటుప్పల్.సీఐ మన్మధ కుమార్



**చౌటుప్పల్. ఆగస్టు 23. ప్రభాత సూర్య :** సైబర్ నేరాల పట్ల విద్యార్థుల అప్రమత్తంగా ఉండాలని,విద్యార్థి దశలోనే బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని చౌటుప్పల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ మన్మధ కుమార్ అన్నారు. రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు ఆదేశాల మేరకు, చౌటుప్పల్ డివిజన్ ఏసిపి పి మధుసూదన్ రెడ్డి నేతృత్వంలో శనివారం చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని గాంధీ పార్క్ సమీపంలోని ప్రతిభ ఒకేషనల్ జూనియర్ కళాశాలలో మహిళ సాధికారత అభివృద్ధి కేంద్రం వారి సహకారంతో విద్యార్థులకు సైబర్ క్రైమ్, ఇతర అంశాలపై అవగాహన కార్యక్రమాన్ని శనివారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సీఐ మన్మధ కుమార్ విచ్చేసి మాట్లాడుతూ.. వ్యక్తిగత సమాచారాన్ని లక్ష్యంగా చేసుకొని సైబర్ నేరగాళ్లు సైబర్ మోసాలకు పాల్పడుతున్నారని వాటి కట్టడికి అప్రమత్తత ఒక్కటే మార్గం అన్నారు. మాదకద్రవ్యాల వినియోగం వైపు వెళ్తే జీవితాలు నాశనం అవుతాయన్నారు. విద్యార్థులు క్షణికావేశాలకు దూరంగా ఉండాలన్నారు. చిన్నపిల్లలపై నేరాలు ఎక్కువయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. విశృంఖల,పాశవికమైన ఆలోచన విధానాల వలన ఈ దురగతాలు చేసుకుంటున్నాయన్నారు. వీటి కట్టడికే చట్టాల ద్వారానే కాక మనుషుల మస్తిష్కాలలో మార్పు రావాల్సి ఉందన్నారు. విద్యార్థులు టెక్నాలజీని మిస్ యూస్ చేయవద్దని, ఆన్లైన్ గేమ్స్ ఆడొద్దని, గుర్తు తెలియని వ్యక్తులతో ఆన్లైన్లో చాట్ చేయొద్దని, వ్యక్తిగత సమాచారాన్ని ఇతరులతో పంచుకోవద్దని విద్యార్థులకు సూచించారు. ముఖ్యంగా బాలికలు గుర్తుతెలియని వ్యక్తుల వ్యక్తుల బైకులపై ప్రయాణం చేయవద్దని సూచించారు. షీ టీమ్స్, గంజాయి, సైబర్ నేరాలు, సీసీ కెమెరాల ఏర్పాటు వంటి పలు అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అత్యవసర పరిస్థితిలో మహిళలు టీ ఆప్స్ డౌన్లోడ్ చేసుకోవాలని సూచించారు. సైబర్ క్రైమ్-1930, 100 నెంబర్ ద్వారా, మహిళలు 181 నెంబర్ కూడా సమాచారం అందించాలని సూచించారు. వారి పేర్లు గోప్యంగా ఉంటాయని తెలిపారు. విద్యార్థులు క్రమశిక్షణలో చదువుకొని చదువుకున్న పాఠశాలకు, ఉన్న ఊరికి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సబ్ ఇన్స్పెక్టర్ విజయ్ భార్గవ్, మహిళ సాధికారత అభివృద్ధి కౌన్సిలర్ అండ్ కోఆర్డినేటర్ శ్రీవాణి, డిస్క్ ఆఫీసర్ ప్రియాంక, కళాశాల కరస్పాండెంట్ సిలివేరు ధనలక్ష్మి, ప్రిన్సిపాల్ సిలివేరు శ్రీనివాస్, శ్రీ చైతన్య పారామెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ శేఖర్ రెడ్డి, అధ్యాపక బృందం, తదితర విద్యార్థుల విద్యార్థులు పాల్గొన్నారు.

## ఖాజీపూర్ గ్రామంలో ఘనంగా ఆంజనేయస్వామి జాతర



**మద్దూర్ ఆగస్టు 23 ప్రభాతవార్త** నారాయణపేట జిల్లా మద్దూర్ మండల పరిధిలోని ఖాజీపూర్ గ్రామంలో శనివారం అంగరంగ వైభవంగా శ్రీ ఆంజనేయస్వామి జాతర బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఆంజనేయస్వామి ఆలయం దగ్గర వైభవంగా వేడుకలు జరిగాయి. ఆంజనేయస్వామి వారికి ఉదయం స్వామివారికి ప్రత్యేక పూజలతో పాటు అభిషేక పూజలు నిర్వహించారు.ఈ పూజలకు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.అనంతరం అన్నదాన కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమంలో కమ్మరి మహిపాల్ ,సి. శ్రీనివాస్, బోయిని శ్రీనివాస్, సి. చంద్రప్ప, వీరారెడ్డి లు, పూజారి పిల్లి లాలప్ప,అన్నదాత కానగడ్డ జములప్ప,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## స్వర్గీయ సురవరం సుధాకర్ రెడ్డి సేవలు మరువలేనివి



-సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎండి పాష
-సిపిఎం పార్టీ చౌటుప్పల్ మున్సిపల్ కార్యదర్శి గోశిక కరుణాకర్

**చౌటుప్పల్. ఆగస్టు 23. ప్రభాత సూర్య:** నల్లగొండ మాజీ ఎంపీ, సిపిఐ జాతీయ మాజీ కార్యదర్శి సురవరం సుధాకర్ రెడ్డి పార్టీకి చేసిన సేవలు మరువలేని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎండీ పాష అన్నారు. శనివారం చౌటుప్పల సిపిఎం పార్టీ మున్సిపల్ కార్యదర్శి గోషిక కరుణాకర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పార్టీ నాయకులు సురవరం సుధాకర్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎండి పాషా మాట్లాడుతూ.. సురవరం సుధాకర్ రెడ్డి 1942లో పుట్టి, కమ్యూనిస్టు పార్టీ లో పనిచేస్తూ పేద ప్రజల పక్షాన అనేక ఉద్యమాలు చేసి పోరాడి సాధించిన గొప్ప వ్యక్తి అని అన్నారు. రెండుసార్లు ఎంపీగా ఎన్నికై జిల్లాలోని అనేక ప్రజా సమస్యల సాధనకై పోరాడిన వ్యక్తి స్వర్గీయ సురవరం సుధాకర్ రెడ్డి అని కొనియాడారు. ఉమ్మడి తెలుగు రాష్ట్రాల నుండి సిపిఎం పార్టీ నుండి సీతారాం ఏచూరి, సిపిఐ పార్టీ నుండి సురవరం సుధాకర్ రెడ్డి జాతీయ నాయకత్వ స్థానంలో నిలిచి తెలుగువారి గౌరవాన్ని నిలబెట్టారని కొనియాడారు. కమ్యూనిస్టులుగా పుట్టి, కమ్యూనిస్టులుగా మరణించడం అంటే మహాత్ములుగా మరణించడమే అని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా కమిటీ సభ్యులు గంగాదేవి సైదులు, రాగిరి కిష్టయ్య, నాయకులు దోనూరు నర్సిరెడ్డి, బండారు నరసింహ, బత్తుల దాసు, బాతురాజు దశరథ, పర్ని ధర్మారెడ్డి, భావండ్లపల్లి స్వామి, గుణముని ఐలయ్య, చికూరు ఈ దయ, సిలివేరు జంగయ్య, చింతకింది పాండు, రాములు, బోయ యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

## శోభాయమానంగా శ్రావణమాస ప్రత్యేక పూజలు





శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో శ్రావణమాస ముగింపు ఉత్సవం...
దేవాలయ కమిటీ చైర్మన్ బొబ్బిళ్ళ మురళి

**చౌటుప్పల్. ఆగస్టు 23. ప్రభాత సూర్య :** చౌటుప్పల్ పురపాలక కేంద్రంలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో శనివారం శ్రావణమాసపు ముగింపు ఉత్సవ పూజా కార్యక్రమాలు దేవాలయ కమిటీ చైర్మన్ బొబ్బిళ్ళ మురళి ఆధ్వర్యంలో శోభాయమానమంగా జరిగాయి. శ్రావణమాసంను పురస్కరించుకొని 30 రోజులు శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో ప్రతినిత్యం రుద్రాభిషేకం, గోత్రనామార్చన కార్యక్రమాలు నిర్వహించుకుని మొదటి శుక్రవారం కుంకుమార్చన, మూడవ శుక్రవారం వరలక్ష్మీ వ్రతం నిర్వహించుకోవడం జరిగిందని దేవాలయ కమిటీ చైర్మన్ బొబ్బిళ్ల మురళి తెలిపారు. నిర్వహించారు. ఉదయం నుండి మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకము లక్ష బిల్వార్చన కార్యక్రమం వేద పండితులచే భక్తుల సమక్షంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గుత్తా వెంకట్రామిరెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం చౌటుప్పల ఆర్యవైశ్య సంఘంచే భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ బొబ్బిల మురళి సంధ్యా దంపతులు, మున్సిపల్ కమిషనర్ గుత్తా వెంకటరామిరెడ్డి,మేనేజర్ శ్రీధర్ రెడ్డి,కామిశెట్టి చంద్రశేఖర్ గుప్తా,గుర్రం వెంకటేష్, వర్కాల వెన్నెల రవి గౌడ్ తూర్పాటి నరసింహ, ఉప్పల కృష్ణ కుసుమ, మంచి కంటి భాస్కర్ గుప్తా ప్రమీల, సుర్వినరసింహ గౌడ్ ,పాత్రికేయులు సామిడి రాఘవరెడ్డి, గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ అధ్యక్షురాలు వెన్ రెడ్డి సంధ్య, డాక్టర్ ఉజ్జీనీ మంజుల, సందగళ్ల విజయ సతీష్ గౌడ్, దేవరపల్లి గోవర్ధన్ రెడ్డి, దాచేపల్లి రాజు నాంపల్లి శ్రీనివాస్ దాచేపల్లి శ్రీను, కంశెట్టి వెంకన్న, మునుకుంట్ల సత్యనారాయణ గౌడ్ పద్మ దంపతులు, కొసనం రామ్ రెడ్డి అనురాధ , బుడిగ బాలకృష్ణ , గుజ్జుల రవీందర్ రెడ్డి, వి ఎల్ కె శ్రీనివాస్ గుప్తా,సింగర్ కొండ శ్రీనివాస్, సముద్రాల వాణి, ఉప్పల కేదార్నాథ్, వీరమల్ల సూర్యనారాయణ, దాడి పద్మ, కీర్తన, పోలోజు జ్యోతి, నిమ్మల ఆండాలు, కాసుల కౌసల్య, వర్కాల మంజుల, పబ్బు మౌనిక, రాజపేట శ్రీలత, బొడ్డు నిర్మల, అరుణ భూపాల్ చారి, తదితర మహిళా భక్తులు పెద్ద ఎత్తున కార్యక్రమంలో పాల్గొన్నారు.

## అనాధ బాలలకు మరియు వృద్ధులకు నాణ్యమైన విద్యతో పాటు వసతిని అందిస్తాం

శ్రీ విశ్వకర్మ గాయత్రి ఆశ్రమ ట్రస్ట్ వ్యవస్థాపకులు శ్రీ అరుణ్ కుమార్ స్వామి అన్నారు



**వనపర్తి ప్రభాత సూర్య ప్రతినిధి** వనపర్తి జిల్లాలో నూతనంగా ఏర్పాటు చేసిన ట్రస్టు ఆధ్వర్యంలో మొదట ప్రారంభ సందర్భంగా వనపర్తి జిల్లా కేంద్రంలోని చేయూత అనాధాశ్రమంలో వృద్ధులకు మరియు చిన్న పిల్లలకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.అనంతరం కొత్తకోట పట్టణంలో కోట్ల ఆంజనేయ స్వామి ఆలయంలో భజన బృందం సభ్యులకు శాలువాలతో సన్మాన కార్యక్రమం నిర్వహించి అల్పాహారం ఏర్పాటు చేశారు. అనంతరం ట్రస్టు నిర్వాహకులు మాట్లాడుతూ అనాధ బాలలకు మరియు వృద్ధులకు నాణ్యమైన విద్యతో పాటు వసతిని కూడా అందించి వారి ఉజ్వల భవితకు బాటలు వేయాలనే మహోన్నత సంకల్పంతో శ్రీ విశ్వకర్మ గాయత్రి ఆశ్రమ ట్రస్ట్ ను ఏర్పాటు చేశామని వ్యవస్థాపకులు శ్రీ అరుణ్ కుమార్ స్వామి అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు..

## ప్రజా సమస్యల పరిష్కరించాలని వినతి పత్రం అందజేత



**చౌటుప్పల్.ఆగస్టు 23. ప్రభాత సూర్య** చౌటుప్పల్ మండలం జైకేసారం గ్రామంలోని ప్రజా సమస్యల పరిష్కరించాలని శనివారం గ్రామ పంచాయతీ కార్యదర్శి సరితకు సిపిఎం పార్టీ నాయకులు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు రాగిరు కిష్టయ్య మాట్లాడుతూ... గ్రామపంచాయతీలలో నిధులు లేక పారిశుద్ధ్యం, నిధులు లేక చెత్త ట్రాక్టర్ తిరగలేని పరిస్థితి ఉందని అన్నారు. రాత్రి వేళల్లో వీధిలైట్లు కూడా వెలగని పరిస్థితి ఉందని అన్నారు. గ్రామ ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. ఎల్లంకి అడ్డరోడ్డు నుండి నేలపట్లకు బీటు రోడ్డును వేయాలని అన్నారు. అర్హులైన వారందరికీ పెన్షన్లు అందించాలని అన్నారు. ఐగ్రామంలో కుక్కల బెడద ఎక్కువైందని వృద్ధులు, మహిళలు, చిన్నపిల్లలు భయభ్రాంతులకు గురవుతున్నారన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్థానిక ఎన్నికలు నిర్వహించి గ్రామ పంచాయతీలకు నిధులు కేటాయించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు పల్లె మధుకృష్ణ, సిపిఎం గ్రామ కార్యదర్శి పొట్ట శ్రీనివాస్, మండల కమిటీ సభ్యులు బోదాస్ వెంకటేశం, సిపిఎం నాయకులు మాడగోని మారయ్య, పల్లె శివకుమార్, బోదాస్ నరేష్, పొట్ట సాంబశివులు, వనం విజయ్ కుమార్,పొట్ట వెంకటయ్య,బోడిగే సైదులు, రాగిరి యాదయ్య, పాలమాకుల రాకేష్, పల్లె శంకరయ్య,పల్లె సత్తయ్య,రుద్రగోని మధు తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ స్మారక ఫౌండేషన్ ట్రస్ట్ చే ఆర్థిక సహాయం అందజేత



**చౌటుప్పల్.ఆగస్టు 23. ప్రభాత సూర్య:** చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని తంగేడిపల్లి గ్రామానికి చెందిన స్వర్గీయ దేశగొని అంజయ్య గౌడ్ కుమారుడు దేశగోని వెంకటేశం ఇటీవల అనారోగ్యంతో బాధపడుతున్న విషయాన్ని తెలుసుకున్న రాజీవ్ స్మారక ఫౌండేషన్ ట్రస్ట్ శనివారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, ట్రస్ట్ కార్యదర్శి ఎంఏ ఖయ్యూం ల చేతుల మీదుగా 15,000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అలాగే మసీదు గూడెం గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న కాటేపల్లి సత్తమ్మకు 15,000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు రాజీవ్ స్మారక ఫౌండేషన్ ట్రస్ట్ ఎల్లవేళలా అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజింగ్ సెక్రటరీ నల్ల నరసింహ, కేతరాజు అచ్చయ్య, శామకూర రాజయ్య, రావుల స్వామి, చామకూర రుద్రయ్య, కేతరాజు రాజు, ఊదరి మహేష్, చింతల రాజు, బాలగోని శ్రీకాంత్, మసీదు గూడెం గ్రామ శాఖ అధ్యక్షుడు సూరి భూపాల్ రెడ్డి, మర్రి మల్లికార్జున్ రెడ్డి, ఎడ్ల పాండు రెడ్డి, సూరి వెంకటరెడ్డి, డి వెంకటేశం, పకీరు రామిరెడ్డి,పి జంగయ్య, నిమ్మల నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసీలపై ఆపరేషన్ కగార్ అత్యాకాండను ఆపాలి

వరంగల్ పట్టణంలో జరిగే బహిరంగ సభను జయప్రదం చేయండి
బట్టు రామచంద్రయ్య పిలుపు



**భువనగిరి, ఆగష్టు 23( ప్రభాత సూర్య):** ఆదివాసీలపై ఆపరేషన్ కగారు హత్యకాండను ఆపివేయాలని, కాల్పుల విరమణ పాటించాలని కోరుతూ రేపు వరంగల్ పట్టణంలో నిర్వహిస్తున్న బహిరంగ సభను జయప్రదం చేయాలని ఆదివాసి హక్కుల పోరాట సంఘీభావ వేదిక ఉమ్మడి నల్లగొండ జిల్లా కన్వీనర్ బట్టు రామచంద్రయ్య పిలుపునిచ్చారు. శనివారం భువనగిరి పట్టణంలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో బహిరంగ సభ పోస్టర్ ను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా బట్టు రామచంద్రయ్య మాట్లాడుతూ ప్రపంచంలో, దేశంలో ఆదివాసులు జీవించే హక్కు పూర్తిగా ప్రమాదంలో పడిందని ఆవేదన వెలిబుచ్చారు. తర తరాలుగా దట్టమైన అడవులు, కొండలతో, జంతువులతో గడిపిన ఆదివాసీల సాంస్కృతిక జీవన వ్యవస్థ, వారసత్వం ధ్వంసం చేయబడుతుందని అన్నారు. సామ్రాజ్యవాదం ముసుగులో జరిగే విధ్వంసకర అభివృద్ధిలో దుర్భరమైన జీవనాన్ని ఆదివాసులు గడుపుతున్నారని ఆవేదన వ్యక్తపరిచారు. ఆదివాసుల జీవించే హక్కు నిరంతరాయంగా వేటాడబడుతున్నదని, రాజ్యాంగంలో పేర్కొన్న ప్రాథమిక హక్కుగా ఉన్నటువంటి జీవించే హక్కు కూడా ఆపరేషన్ కగార్ పేరుతో పూర్తిగా అణిచివేతకు గురవుతున్నారని అన్నారు. కేంద్రంలోని మోడీ బిజెపి ప్రభుత్వం తన అనుయాయులైన అంబానీ, అదాని లాంటి కార్పొరేట్ శక్తులకు అడవి సంపదను దోచి పెట్టడానికి ఈ ఆపరేషన్ కగారు పేరుతో హత్యాకాండను కొనసాగిస్తున్నారని ఈ విధానాలకు వ్యతిరేకంగా ఆదివారం రోజు ఉదయం 10 గంటలకు వరంగల్ పట్టణంలోని అంబేద్కర్ భవనంలో నిర్వహిస్తున్న బహిరంగ సభలో ప్రజాతంత్ర వాదులు, లౌకికవాదులు, అభ్యుదయవాదులు, ప్రజాసంఘాల బాధ్యులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని రామచంద్రయ్య కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు కొండమడుగు నర్సింహ్మ, దయ్యాల నర్సింహ, పల్లెర్ల అంజయ్య, అశోక్, నాగమణి, మైసయ్య, వెంకటేశ్, ఎల్లయ్య , యాదగిరి, లీల, బాల్ నరసింహ, లక్ష్మీనరసయ్య తదితరులు పాల్గొన్నారు.

# సురవరం మరణం వామపక్ష ప్రజా ఉద్యమాలకు తీరని లోటు

**సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బచ్చనగోని గాలయ్య**

**సంస్థాన్ నారాయణపురం, ఆగస్టు 23(ప్రభాత సూర్య):** దసిపిఐ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి మరణం సిపిఐ పార్టీకి, వామపక్ష ఉద్యమాలకు తీరని లోటు అని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బచ్చనగోని గాలయ్య అన్నారు. శనివారం నారాయణపురం మండల కేంద్రంలోని చౌరస్తాలో సురవరం చిత్రపటానికి స్థానిక మండల నాయకులతో కలిసి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా గాలయ్య మాట్లాడుతూ సుధాకర్ రెడ్డి చిన్నప్పటినుండే వామపక్ష భావాలకు ఆకర్షితులై ఏఐఎస్ఎఫ్ లో చేరి అంచెలు గా విద్యార్థి యువజన సంఘాలకు జాతీయ కార్యదర్శిగా పనిచేసిన సందర్భంలో 21 సంవత్సరాలకు ఉన్న ఓటు హక్కును 18 సంవత్సరాలకు తగ్గించాలని పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహించి దానిని సాధించారు అదేవిధంగా నల్లగొండ జిల్లా పార్లమెంటు సభ్యులుగా ఉండి అనేక స్టాండింగ్ కమిటీ ల కు చైర్మన్ గా ఉండి అసంఘటిత రంగ కార్మికుల సంక్షేమం కోసం మరియు గ్రామీణ ప్రాంతంలో ఉపాధి హామీ పథకం చట్టం తీసుకురావడంలో ప్రముఖ పాత్ర పోషించారని అదే విధంగా సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శిగా పార్టీని విజయవంతంగా నడిపించడంలో ప్రముఖ పాత్ర పోషించారు.నారాయణపురం మండలంలోని రాచకొండ ప్రాంతంలో అప్పటి ప్రభుత్వం ఫీల్డ్ ఫైరింగ్ రేంజ్ ని ఏర్పాటు చేస్తామని ప్రకటించిన నేపథ్యంలో గిరిజనులను సమీకరించి ఢిల్లీ వీధిలో ధర్నా నిర్వహించి అప్పటి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ఈ ప్రాంతనికి రాకుండా చేశారు. సురవరం భౌతికంగా మన మధ్యన లేకపోయినా ఆయన ఆదర్శాలను ఆయన చేసిన పోరాటాలను స్మరించుకుంటూ భవిష్యత్తులో ప్రజా ఉద్యమాలను ఉధృతం చేసి వారు కలలుగన్న సమాజం కొరకు పనిచేస్తామని తెలుపుతూ వారి ఆత్మకు శాంతి ప్రకటించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్, జిల్లా సమితి సభ్యులు చిలివేరు అంజయ్య, కలకొండ సంజీవ, మండల కార్యవర్గ సభ్యులు వీరమల్ల యాదయ్య, పల్లె మల్లారెడ్డి, మాజీ సర్పంచ్ దేశిడి నరేందర్ రెడ్డి,మాజీ ఎంపిటిసి రుద్ర రాములు, కాంగ్రెస్ నాయకులు గుత్తా ప్రేమ్ చందర్ రెడ్డి , ఏపూరి సతీష్,అక్బర్ అలీ,



మందుల బాలకృష్ణ, జక్కిడి చంద్రారెడ్డి, కుక్కల నరసింహ, టిఆర్ఎస్ నాయకులు తెలంగాణ భిక్షం,సిపిఐ నాయకులు ముత్యాల అంజయ్య, పందుల యాదగిరి, పందుల వెంకటయ్య, సింగపంగ మల్లయ్య, మోగదాల సత్తయ్య, ఎర్రోళ్ల లింగయ్య, భీమనపల్లి గాలయ్య, పల్లె గోపాల్ రెడ్డి, సుక్క చంద్రయ్య, పాక జంగయ్య, చిలువేరు పెంటయ్య, చింతకింది ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాసమస్యల పరిష్కారంకై ఈనెల 30 న తహశీల్దార్ కార్యాలయం ముందు నిర్వహిస్తున్న ధర్నాను జయప్రదం చేయండి

**సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా పిలుపు**




**భువనగిరి, ఆగష్టు 23(ప్రభాత సూర్య):** మండల వ్యాప్తంగా ప్రజలు ఎదురుకుంటున్న సమస్యలు పరిష్కరించాలని, రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేయాలని ఈనెల 30 న భువనగిరి తహశీల్దార్ కార్యాలయం ముందు నిర్వహిస్తున్న ధర్నాలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా పిలుపునిచ్చారు. శనివారం స్థానిక సుందరయ్య భవన్ భువనగిరిలో సిపిఎం భువనగిరి మండల కమిటీ సమావేశం జిల్లా కమిటీ సభ్యులు దయ్యాల నర్సింహ అధ్యక్షున జరుగగా ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా నర్సింహ పాల్గొని మాట్లాడుతూ గ్రామాల్లో పేరుకపోయాయని అన్నారు. ప్రధానంగా మంచినీళ్లు, విద్యుత్తు, మురికి కాలువలు లాంటి సమస్యలు గ్రామాలలో పెద్ద ఎత్తున తిష్ట వేశాయని మొన్న పడిన వర్షాలకు రోడ్లకు గుంతలు ఏర్పడ్డాయని వాటిని పట్టించుకునే నాధుడే లేదని అన్నారు. పంచాయతీ కార్యదర్శులు సమస్యలు పరిష్కరించమంటే అప్పులు చేసి ఎంతకాలం పనులు చేపించాలని ఆవేదన పడుతున్నారని అన్నారు. గ్రామాల ఇంచార్జి అధికారులు పేరుకు తప్ప వారు గ్రామాలను సందర్శించే పరిస్థితి లేదని విమర్శించారు. మరో పక్క కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు అనేక వాగ్దానాలు ఇచ్చారని ఒకటి రెండు తప్ప ఏ ఒక్కటి సరిగ్గా అమలు జరపలేదని అన్నారు. గ్రామాలలో పెన్షన్స్, అందరికీ ఇందిరమ్మ ఇల్లు, వ్యవసాయతర కుటుంబాలకు 12,500 మహిళలకు ఆర్థిక సహకారం లాంటివి అమలు చేయాలు వేయడం లేదని అన్నారు. ఈ వాగ్దానాలను అమలు చేయాలని, ప్రజా సమస్యలు పరిష్కరించాలని తహశీల్దార్ కార్యాలయం ముందు నిర్వహిస్తున్న ధర్నాలో రైతులు, వ్యవసాయ కూలీలు, వృత్తిదారులు, పేదలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని నర్సింహ కోరారు. ఈ సమావేశంలో మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య, మండల కార్యదర్శివర్గ సభ్యులు కొండ అశోక్, కొండమడుగు నాగమణి, మండల కమిటీ సభ్యులు పాండాల మైసయ్య, అబ్దులపురం వెంకటేశ్,మోటే ఎల్లయ్య , కొండపురం యాదగిరి, బొల్లెపల్లి లీల, మధ్యపురం బాల్ నరసింహ, కళ్లెం లక్ష్మీనరసయ్య తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో మౌలిక సదుపాయాల కోసం ప్రత్యేక నిధులు కేటాయించాలి

**: సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం**

**చండూరు, ( గట్టుప్పల ) ఆగస్టు23( విజయ క్రాంతి):** స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను విస్మరించి రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటూ రాజకీయ పబ్బం గడుపుకుంటున్నాయని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం అన్నారు. గట్టుప్పల మండల పరిధిలోని తేరటుపల్లి గ్రామంలో సిపిఎం బృందం సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మార్కండేయ కాలనీలో సీసీ రోడ్లు, మురికి కాలువలు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన అన్నారు. తేరటుపల్లి నుండి షేరిగూడెం, వెల్మకన్నె ఈ గ్రామాలకు బీటీ రోడ్డు నిర్మించాలని, చండూరు ప్రధాన రహదారి రోడ్డు నుండి స్కూల్ వరకు మురికి కాల్వ లేక ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వర్షాకాల సీజన్లో రైతులు ప్రజలు ఎదుర్కొనే సమస్యలపై ముందస్తు ప్రణాళికలను రూపొందించి అందుకు తగిన విధంగా కావలసిన సౌకర్యాలను సిద్ధం చేసుకోవాల్సిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అది విస్మరించి రాజకీయ లబ్ధి కోసం ప్రయత్నిస్తున్నాయే తప్ప చిత్తశుద్ధితో సమస్యలు పరిష్కారం చేయడంలేదని ఆరోపించారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు కోసం కావాలని గంటల తరబడి క్యూ లైన్ లలో నిలబడిన దొరకని పరిస్థితి నెలకొన్నదని అవేదన వ్యక్తం చేశారు. వర్షాకాలంలో దోమలు, ఈగలు ఇంట్లోకి ప్రవేశించడం వలన ప్రజలు రోగాల బారిన పడే అవకాశం ఉందని,గ్రామాల్లో ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి వైద్యం అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు అచ్చిన శ్రీనివాసులు, పగిళ్ల శ్రీనివాస్, వల్లూరి శ్రీశైలం, కట్ట యాదగిరి, వల్లూరి జంగయ్య, అచ్చిన బీరప్ప, పబ్బు



లింగస్వామి, జోగు మల్లయ్య, గిరి బిక్షం, పోలోజు గిరి సువర్ణ, మాజీ వార్డ్ మెంబర్ వల్లూరి కొండమ్మ, పోలోజు రవీంద్ర చారి, బండ ముత్తమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఇబ్రహీంపట్నంలో కార్మిక శాఖ భవనం ఏర్పాటు చేయాలి



భవన నిర్మాణ కార్మికులకు లేబర్ కార్డు ఉన్న వారికి 10 లక్షల రూపాయలు ఇన్సూరెన్స్ ఇవ్వాలి, శ్రీ మల్లికార్జున భవన నిర్మాణ కార్మిక సంఘం సిఐటియు 2 వ మహాసభ ఇబ్రహీంపట్నంలో పాషా నరహరి స్మారక కేంద్రంలో ఏర్పాటుచేసి ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి ఎం చంద్రమోహన్ గారు మాట్లాడుతూ బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నంలో భవన నిర్మాణ కార్మికులకు హెల్పర్ బోర్డులో ఉన్నటువంటి నిధులను వేరే సంస్థలకు మళ్ళించవద్దు భవన నిర్మాణ కార్మికులకే వర్తింపచేయాలి, భవన నిర్మాణ కార్మికుడు ప్రమాదవశత్తు చనిపోయిన వారికి ఇన్సూరెన్స్ పది లక్షల రూపాయలు ఇవ్వాలి, అంగ వైకల్యం కోల్పోయిన వారికి ఐదు లక్షలు, సహజ మరణానికి రెండు లక్షలు ఇవ్వాలి, 60 సంవత్సరాలు పై వయస్సు దాటిన వారికి నెలకు పదివేల పెన్షన్ ఇవ్వాలి, పెళ్ళికానుక 1లక్ష రూపాయలు ఇవ్వాలని ప్రభుత్వం నికి డిమాండ్ చేశారు ,గత టీఆర్ఎస్ ప్రభుత్వం ఇబ్రహీంపట్నం మండలం సాయ గూడ గ్రామంలో కార్మిక శాఖ భవనం స్థలము ఏర్పాటు చేసింది, కోటి రూపాయలు భవనానికి కూడా నిధులు సాంక్షన్ చేయడం జరిగింది,కానీ ఇప్పటి వరకు భవనానికి ఎటువంటి పనులు చేయలేదు, ఆ భవనానికి కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేసి నిర్మాణం చేయాలని అన్నారు, ఈ మహాసభ సందర్భంగా నూతన కమిటీ 9 మంది తో ఎన్నుకోవడం జరిగింది, గౌరవ అధ్యక్షులు నర్కుడి యాదయ్య ,అధ్యక్షులు చింత పట్ల ఎల్లేశ , ప్రధాన కార్యదర్శి బొస్పల్లి రాజు, కోశాధికారి కొంగర జంగయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ సంతోష్ కుమార్, ఓ శ్రీను, సహాయ కార్యదర్శి లు, అంకమ్మరావు , నర్కుడు సురేష్, ఆర్గనైజర్ గా పచ్చల జంగయ్య లుగా ఎన్నుకున్నారు ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి వై స్వప్న,సిఐటియు మున్సిపల్ కన్వీనర్ చింతపట్ల ఎల్లేశా, సీఐటీయూ నాయకులు గిరి, వీరేషం, వి వెంకటేష్ ఎం శివ,జి తిరుపతయ్య,ఎం మహేష్,కె శ్రీ రాములు తదితరులు పాల్గొన్నారు

## బీచుపల్లి అంజన్నను దర్శించుకున్న వందేమాతరం యోగా టీం సభ్యులు.



**వనపర్తి ప్రభాత సూర్య ప్రతినిధి..**ప్రతి మాసంలో వచ్చే అమావాస్య రోజున హనుమంతునిని ప్రార్థిస్తే ... సకల సంపదలు చేకూరుతాయని పండితులు అంటున్నారు. రుద్రాంశ సంభూతుడైన ఆంజనేయుడిని సింధూరంతో అర్చించడం ద్వారా అష్టైశ్వర్యాలు సిద్ధిస్తాయని ప్రతీతి. శ్రావణమాసం చివరి రోజు అమావాస్య సందర్భంగా కొత్తకోట వందేమాతరం యోగా టీం సభ్యులు దర్శించుకున్నారు. శనివారం ఉదయం వేకువజామున కృష్ణా నదీ స్నానాలు ఆచరించి ఆలయానికి చేరుకున్నారు. అర్చకులు. స్వామివారికి పంచామృతాభిషేకం, ఆకుపూజ, తీర్థప్రసాదాల నివేదన, మహామంగళహారతి కార్యక్రమాలను యోగా టీం సభ్యులకు నిర్వహించారు..

## కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి మరణం వామపక్ష, ప్రజాస్వామ్య ఉద్యమాలకు తీరని లోటు

**సీపీఐ గట్టుప్పల మండల.సమితి ఆధ్వర్యంలో ఘనంగా సురవరంకు నివాళులు**

**భీమనపల్లి రమేష్**



సిపిఐ మండల కార్యదర్శి సుప్రసిద్ధ కమ్యూనిస్టు యోధుడు, సిపిఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి, మాజీ పార్లమెంటేరియన్ సురవరం సుధాకరరెడ్డి మరణం వామపక్ష, ప్రజాస్వామ్య ఉద్యమాలకు తీరని లోటని సీపీఐ మండల కార్యదర్శి వేమనపల్లి రమేష్అన్నారు. సీపీఐ గట్టుప్పల మండల. సమితి ఆధ్వర్యంలో గట్టుప్పల సెంటర్లో సురవరం. చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీపీఐ మండల కార్యదర్శి భీమనపల్లి రమేష్. మాట్లాడుతూ సురవరం ఆరోగ్యం క్షీణించడంతో హైదరాబాద్ గచ్చిబౌలిలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారన్నారు. సిపిఐ రాష్ట్ర 4వ మహాసభలు ముగిసిన కొద్ది నిమిషాలకే తమ ఆత్మీయ నేత సురవరం మరణించిన వార్త తెలియడంతో సిపిఐ నాయకులు, పార్టీ శ్రేణులు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారన్నారు. సురవరం సుధాకర్‌రెడ్డి 1942, మార్చి 25న ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా కాన్‌రేవ్‌పల్లిలో జన్మించారు. ఆయన తండ్రి వెంకట్‌రామ్‌రెడ్డి. తెలంగాణ వైతాళికుడు, గోల్కొండ పత్రిక సంపాదకులు సురవరం ప్రతాపరెడ్డి స్వయాన సుధాకర్‌రెడ్డికి పెదనాన్న అవుతారన్నారు.ఎఐఎస్ఎఫ్, ఎఐవైఎఫ్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అధ్యక్ష ప్రధాన కార్యదర్శిగా, అనంతరం కాలంలో ఎస్ఎఫ్, వైఎఫ్ జాతీయ అధ్యక్ష ప్రధాన కార్యదర్శిగా ఢిల్లీలో ఉంటూ దేశవ్యాప్త విద్యార్థి, యువజన ఉద్యమాల వ్యాప్తికి విశేష కృషి చేశారు. ఈ సందర్భంగా ఆయన నేతృత్వంలో పనిచేసిన ఆనేక మంది విద్యార్థి, యువజన నాయకులు తరువాత కాలంలో వివిధ రాష్ట్రాల్లో రాజకీయ నాయకులుగా ఎదిగారన్నారు.సురవరం సుధాకరరెడ్డి చక్కని వాగ్ధాటి, విషయ స్పష్టత కలిగిన వక్త. ఒకతరం విద్యార్థి, యువజనులకు ఆయనో ఆకర్షణ. గుర్తింపు పొందిన పార్లమెంటేరియన్ గా కీర్తి గడించారన్నారు. 2008 నుండి సిపిఐ డిప్యూటీ జనరల్ సెక్రటరీగా పనిచేసిన తదుపరి 2012లో పాట్నాలో పార్టీ 21వ మహాసభలో ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకోబడ్డారు. పుదుచ్చేరి (2015), కొల్లాం(2018) మహాసభలో తిరిగి ఎన్నుకోబడిన సుధాకరరెడ్డి 2019 జులై 24న పార్టీ జాతీయ సమితి సమావేశంలో ఆరోగ్య కారణాలతో రిలీవ్ అయ్యారన్నారు. సురవరం కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని సీపీఐ పార్టీ తరపున తెలియజేస్తున్నామన్నారు. ఈ నివాళి కార్యక్రమంలో సిపిఐ. గ్రామ శాఖ కార్యదర్శి కారింగ్ శ్రీను. ఐత రాజు లక్ష్మయ్య చేనేత సంఘం జిల్లా అధ్యక్షులు ధనంజయ కట్ట రమేష్ దిలీప్తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యంగా సవరణ బిల్లుతో అవినీతిపరుల గుండెల్లో రైల్లు

**బిజెపి కిషన్ మోర్చా మండల అధ్యక్షుడు వీరమల్ల రాజు గౌడ్**



**గట్టుపల్ ప్రభాతసూర్య 23:-**పార్లమెంటులో కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన 130వ రాజ్యంగా సవరణబిల్లుతో కూడిన అంశాలపై 30 రోజులు జైలు జీవితం గడిపిన, లేదా ఐదు సంవత్సరాల కాల పరిమిత శిక్ష పడిన ప్రధానమంత్రి, ముఖ్యమంత్రి కేంద్ర, రాష్ట్ర మంత్రులకు తక్షణమే ఉద్వాసన పలికే చట్టం కేంద్రం ప్రభుత్వం అమలు చేసే తరుణంలో కాంగ్రెస్ పార్టీ అడ్డుకోవడం సిగ్గుచేటని, వారి గుండెల్లో రైల్లు పరిగెడుతున్నాయి అని బిజెపి కిషన్ మోర్చా గట్టుప్పల్ మండల అధ్యక్షులు వీరమల్ల రాజు గౌడ్ విమర్శించారు. ఈ సందర్భంగా వీరమల్ల రాజు గౌడ్ మాట్లాడుతూ ప్రజాస్వామ్య పరిరక్షణ కొరకు ప్రజాస్వామ్యంపై ప్రజలకు విశ్వాసం కలిగించే దిశగా కేంద్ర హోరీమ్ శాఖ మంత్రి వర్యులు అమిత్ షా పార్లమెంటులో ప్రవేశపెట్టిన రాజ్యంగా సవరణ బిల్లులో నూతనంగా మూడు నూతన చట్టాలను సంబంధిన అంశాలను లోక్ సభ లో ప్రవేశ పెట్టగా కాంగ్రెస్ పార్టీకి చెందిన సభ్యులు ఈ బిల్లును వ్యతిరేకించడం దురదృష్టకరం అని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే కుంభకోణాలకు నిలయం అని దేశంలో అనేక సంవత్సరాలు అధికారంలో ఉండి ఎన్ని కుంభకోణాలకు పాల్పడింది అని మండిపడ్డారు.. బోఫోర్స్ కుంభకోణం నేషనల్ హెరాల్డ్ కుంభకోణం నుండి 2జి స్కాం, బొగ్గు తదితర కుంభకోణాలకు పాల్పడింది కాంగ్రెస్ పార్టీ ఈ విధంగా చెప్పుకుంటూ పోతే అనేక కుంభకోణాలకు పాల్పడినటువంటి కాంగ్రెస్ పార్టీ లోక్ సభలో రాజ్యాంగ సవరణ బిల్లును అడ్డుకోవడం సిగ్గు చేటని విమర్శించారు. దేశవ్యాప్తంగా ఈ యొక్క బిల్లుకు, మేధావుల, ప్రజల సంపూర్ణ మద్దతు ఉందని తెలియజేస్తూ మద్దతు తెలిపిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## అలరించినా వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలు.



మాదాపూర్ ప్రభాత సూర్య : మాదాపూర్ లో ని శిల్పారామం లో ని వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శనివారం సంగీత నృత్య కథనం తో " శ్రీ కృష్ణ లీల అనుభవం" భాగవత కథలతో శ్రీ కృష్ణుడి నృత్యసంగీతకథ గ నృత్యం పై నాగప్రాప్తి, జాహ్నవి, లక్ష్మి వైష్ణవి, సత్యశ్రీ, ఉర్షిత , హర్షిత లు , ధ్రువ వయోలిన్ పై, శ్యామకృష్ణ మ్రిదంగం, సంజన కథానుగానం చేసారు. సాయికృష్ణ డాన్స్ అకాడమీ గురువు శ్రీమతి ఉదయశ్రీ శిష్య బృందం భరత్నాట్యం నృత్య ప్రదర్శనలో గణపతి, శ్రీవిఘ్నారాజం, కాలభైరవాష్టకం, గరుడ గమన, అచ్యుతం కేశవం, రామాష్టకం, భద్రశైల, శివతాండవం,కృష్ణం, నమరామాయణం, రరవెను, మధుర మధుర , పారస్ తిల్లాన అంశాలను ఇంద్రాక్షి, ప్రణీత, మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.

## యూరియా కొరతపై రాజకీయం చేయకుండా

# రైతులకు అందించే ప్రయత్నం చేయండి

**డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సమస్యలన్నింటిని రెండు నెలల్లో పరిష్కరించాలి**

**తెలంగాణ రాష్ట్ర సమగ్ర అభివృద్ధిలో బిజెపి ఎంపీల సహకారం ఎప్పటికీ ఉంటుంది**

**మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తో భేటీ అయి మల్కాజ్గిరి ఎంపి ఈటల రాజేందర్**



**హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్ర సమగ్ర అభివృద్ధిలో భారతీయ జనతా పార్టీ ఎంపీల సహకారం ఎప్పటికీ ఉంటుందని మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ తెలిపారు. ఈమేరకు శనివారం సచివాలయంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తో భేటీ అయి మల్కాజ్గిరి పార్లమెంట్ పరిధిలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సమస్యలపై సుదీర్ఘంగా చర్చించారు. పలు వినతి పత్రాలు మంత్రికి అందజేశారు. అనంతరం ఈటెల మీడియా తో మాట్లాడుతూ యూరియా కొరతపై రాజకీయం చేయకుండా రైతులకు అందించే ప్రయత్నం చేయండి. బాధ్యతగా వ్యవహరించండని చూసించారు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సమస్యలన్నింటిని రెండు నెలల్లో పరిష్కరించాలని డిమాండ్ చేసారు. డబుల్ బెడ్ రూమ్ ఇల్లు విసిరి వేసినట్టు ఎక్కడో దూరంగా ఉన్నాయి. కేటాయింపులు సరిగా జరగలేదు. కరెంటు సౌకర్యం, రోడ్ల సౌకర్యం, డ్రైనేజీలు, లిఫ్టు సరిగా లేవు. ఈ సమస్యలు పరిష్కారం కాకుండా డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలో నివాస ఉండటం కష్టంగా ఉంది. రెండు నెలల్లో పరిష్కారం చూపించాలని కోరడం జరిగింది. ఎవరికైతే కేటాయించారో వారిని మాత్రమే ఉండేలా చూడాలి. కొత్తగా ఇల్లు కేటాయింపులో స్థానిక ప్రజాప్రతినిధుల అభిప్రాయాలు తీసుకోలేదు. నిజంగా పేదరికంలో ఉండి భూమి ఉండి ఇల్లు లేని వాళ్ళకి ఇల్లు ఇవ్వాలి. కొన్ని చోట్ల ఇవ్వలేదు ఆ లిస్టు కూడా ఈరోజు మంత్రి గారికి ఇచ్చాను. ఇల్లు లేని వారికి పేదవారికి మాత్రమే ఇల్లు ఇవ్వాలి తప్ప పైరవీలకు చోటివ్వవద్దని కోరాను. పారదర్శకత పాటించాలని కోరామని తెలిపారు.. బస్తీలలో నివసించే వారికి అక్కడే డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను కట్టిస్తే వారికి జీవనోపాధి సమస్య ఉండదు. కూరగాయలు, పండ్లు అమ్ముకునేవారు, ఇళ్లల్లో పనిచేసే బ్రతికే వారికి అక్కడే ఇల్లు కట్టిస్తే లైవ్లీహుడ్ దెబ్బతినకుండా ఉంటుందనీ కోరాను, దీనికి మంత్రిగారు సుముకత వ్యక్తం చేశారు. హుజురాబాద్ నియోజకవర్గం లో కట్టిన ఇళ్లను కేటాయించకపోవడం వల్ల దర్వాజాలు కిటికీలు పీక్కుని పోతున్నారు.. కావాల్సిన మౌలిక సదుపాయాలు వెంటనే కల్పించి పేదవారికి ఇళ్లను కేటాయించాలని కోరాను. సిమెంట్ ధర, ఇనుము ధర, ఇసుక ధర, మేస్త్రీల ధర పెరిగింది ఐదు లక్షల రూపాయల్లో ఇల్లు కట్టడం సాధ్యం కాదు. కొన్ని నిబంధనలు సడలించి ఇల్లు కట్టుకునే వారికి సాయం అందించాలి. జవహర్ నగర్ భూములకు ప్రభుత్వానికి సంబంధం లేదు. అవి ఆర్మీ భూములు. డంపు యార్డ్ వాసన పక్కన భూములు కొనుక్కొని ఇల్లు కట్టుకునే వారు అందరూ పేదవారే, కానీ రెండు మూడు లక్షల రూపాయల లంచం ఇస్తే తప్ప ఇల్లు కట్టుకునే పరిస్థితి లేదు. రెవెన్యూ అధికారులు, బ్రోకర్లు కలిసి ఇబ్బందులు పెడుతున్నారు. ఇల్లు కూలగొట్టిస్తున్నారు. దీని మీద సమగ్రమైన విచారణ జరిపించాలని పేదవాళ్లు కట్టుకునే ఇళ్లకు ఇబ్బంది పెట్టొద్దని మంత్రి దృష్టికి తీసుకు వచ్చాము. మల్కాజిగిరి జిల్లా ఆఖీఅ మీటింగ్ సంవత్సరంనర అయినా జరగలేదు వెంటనే నిర్వహించాలని శ్రీధర్ బాబు గారిని కోరుతున్నామన్నారు. నాలుగు లక్షల మెజారిటీతో నన్ను గెలిపించారు కాబట్టి బాధ్యతగా వారికోసం కష్టపడుతున్నాను. ప్రభుత్వం ఏదున్న ప్రజల సమస్యలను తీర్చాలి. ప్రజా సమస్యల పరిష్కారం జరిగే వరకు నా ప్రయత్నం కొనసాగుతుంది. డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కట్టే నిర్వహణ బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం తప్ప కేంద్ర ప్రభుత్వాన్ని కాదు. వారు ఇన్ని ఇల్లు అని కేటాయిస్తారు తప్ప.. నిబంధనలు చూసుకోవాల్సింది రాష్ట్రమే. ఒకవేళ కఠిన నిబంధనలు ఉంటే రిలాక్స్ చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కూడా విజ్ఞప్తి చేస్తాము. ఎక్కువ ఇల్లు రాష్ట్రానికి రావాలనేది మా ఎంపీల కోరిక ఉంటుంది. తెలంగాణ రాష్ట్ర సమగ్ర అభివృద్ధిలో భారతీయ జనతా పార్టీ ఎంపీల సహకారం ఎప్పటికీ ఉంటుంది. నేషన్ హైవేలు, రైల్వే పనుల కోసం మేమే కేంద్రమంత్రులను కలిసి వినతిపత్రాలు అందిస్తున్నాము.

**యూరియా కొరత**

రాష్ట్ర ప్రభుత్వాలు అవసరాల మేరకు ఇండెంట్ పెట్టుకొని స్టాక్ తెప్పించి ముందుగానే నిల్వ ఏర్పాటు చేసుకుంటారు. తెలంగాణలో ఎక్కడ ప్లాన్ కొరవడిందో తెలవదు. బాధ్యతగా వ్యవహరించాలి తప్ప కేంద్రం మీద నెపం నెట్టవద్దు. రాజకీయాల కంటే కూడా రైతులకు ఎలా యూరియా అందించాలి అనే ఆలోచన చేయాలి. వేరే వారి మీద నెట్టడం మంచిది కాదు. రాష్ట్రాల అభివృద్ధిలోనే దేశ అభివృద్ధి ముడిపడి ఉంది అనేది మన ప్రధాని నరేంద్ర మోడీ, భారతీయ జనతా పార్టీ సిద్ధాంతము. రైతుబంధు, నేషనల్ హైవేలు, ఫ్లైఓవర్లు ఇతర రాష్ట్రాలతో పాటుగా మనకు కూడా వస్తున్నాయి. మాది సంకుచితంగా వ్యవహరించే ప్రభుత్వం కాదు. వైస్ ప్రెసిడెంట్ కు ఓటు వేయమని ముఖ్యమంత్రి అందరినీ కోరడం చేయడం సహజం. కానీ నేను భారతీయ జనతా పార్టీ ఎంపీని అని అన్నారు.

# బ్యాట్ కోసం సహస్రను చంపేశాడు








**హైదరాబాద్ :** హైదరాబాద్ కూకట్ పల్లిలో బాలికను హత్య చేసిన బాలుడి ఘటనలో పోలీసులు అధికారిక ప్రకటన చేశారు. ప్రచారం జరుగుతున్నట్లుగా డబ్బుల దొంగతనం కోసం ఈ హత్య జరగలేదని.. క్రికెట్ బ్యాట్ కోసమే హత్య జరిగిదని సీపీ అవినాష్ మహంతి తెలిపారు. బాలుడే హత్య చేశాడని అన్ని ఆధారాలు ఉన్నాయని.. దొంగతనం కోసం నెల రోజుల ముందే బాలుడు ప్లాన్ చేసుకున్నట్లుగాతెలిపారు. బాలిక హత్యకు వాడిన కత్తిని కూడా స్వాధీనం చేసుకున్నమని పోలీసులు తెలిపారు. రెండు కుటుంబాలకు పరిచయాలు ఉన్నాయి. ఇరువురి ఇళ్లల్లో ఏవైనా వేడుకలు జరిగితే వచ్చిపోతూంటారు. గత ఏడాది సహస్ర బర్త్ డే వేడుకలకూ ఆ బాలుడు వెళ్లాడు. సహస్ర తమ్ముడితోనూ నిందితుడు స్నేహంగానే ఉంటూ ఇద్దరూ క్రికెట్ ఆడేవారు. సహస్ర తమ్ముడి వద్ద క్రికెట్ బ్యాట్ ఉంది. అది ఇవ్వాలని అడిగినా ఎప్పుడూ ఇవ్వకపోవడంతో దాన్ని గొందతనం చేయాలని అనుకున్నాడు. ఓటీటీలు ఎక్కువగా చూసే అలవాటు ఉన్న బాలుడు.. దొంగతనం చేయడానికి ప్రణాళిక వేసుకున్నాడు. నెల రోజుల పాటు ఇందు కోసం పరిస్థితులు గమనిస్తూ వస్తున్నాడు. ఓటీటీలో క్రైమ్ థ్రిల్లర్ చూసే అలవాటు ఉన్న బాలుడు.. దొంగతనం ఎలా చేయాలో బాలుడు ముందుగానే స్లిప్‌లో రాసుకున్నాడు. చివరిలో మిషన్ డన్ అని కూడా స్లిప్‌లో రాసుకున్నాడు. సహస్ర ఇంట్లో అందరూ పనులకు వెళ్లారని తెలుసుకున్న బ్యాట్ దొంగతనం కోసం సహస్ర ఇంటికి వెళ్లాడు. కిచెన్ లో ఉన్న బ్యాట్ తీసుకుని వెళ్తుంటే సహస్ర గుర్తించి చొక్కా పట్టుకుంది. ఆపై బాలికను తోసేసి కళ్లుమూసి విచక్షణ రహితంగా కత్తితో పొడిచాడని పోలీసులు తెలిపారు. సహస్ర హత్య తరువాత బాలుడు తల్లికి కూడా అనుమానం వచ్చింది. ఆ విషయాన్ని బాలుడ్ని కూడా అడిగింది. అయితే తాను చంపలేదని.. కానీ నువ్వే నన్ను పట్టించేలా ఉన్నావ్ అని తల్లిపై తిరగబడినట్లుగా పోలీసులు చెప్పారు. పోలీసులకు బాలుడుపై ముందే అనుమానం వచ్చిందని.. ప్రాసెస్ ప్రకారం విచారిస్తూ వచ్చే సరికి ఆలస్యం అయింది. వేరే వారు కూడా గోడ వద్ద బాలుడు తచ్చాడుతూ ఉన్న విషయాన్ని చూసి మాకు చెప్పారని పోలీసులు ప్రకటిచం?రు. మర్డర్ తరువాత బాలుడు షర్ట్ కు రక్తం మరకలు అంటుకున్నాయని.. దండెం మీద ఆరేసిన షర్టును అడ్డుపెట్టుకొని ఇంట్లోకి వెళ్లి స్నానం చేశాడన్నారు. బాలుడు రెండు నెలల కిందట ఓ స్మార్ట్ ఫోన్ కొన్నాడని.. అతి ఎక్కడి నుంచి వచ్చిందో ఆరా తీస్తున్నామన్నారు. బాలుడి ఇంట్లో కూడా ఫోన్ కొనేందుకు డబ్బులు ఇవ్వలేదని.. దాన్ని బట్టి ఇతర నేరాలు లు ఇంకేమైనా చేశాడా అనే విషయంపై విచారణ చేస్తున్నామని సీపీ మహంతి తెలిపారు. ఓ చిన్న బ్యాట్ కోసం ఏ మాత్రం సంకోచించకుండా బాలిక ప్రాణాలు తీసిన బాలుడి ఉదంతం అందర్నీ షాక్‌కు గురి చేసింది. అయితే ఈ హత్య కేసులో ఆ బాలుడే కాదు.. అతని తల్లిదండ్రుల పాత్ర కూడా ఉందని..వారిపై కూడా కేసులు నమోదుచేయాలని సహస్ర తల్లిదండ్రులు డిమాండ్ చేస్తూ పోలీస్ స్టేషన్ ముందు ధర్నా చేశారు.

**వాడిని వదలద్దు**

తన కూతురిని చంపిన బాలుడ్ని వదలొద్దని సహస్ర తండ్రి కృష్ణ అన్నారు. అన్యాయంగా తన కూతుర్ని పొట్టనపెట్టుకున్నాడని వాపోయారు. పక్కా ప్లాన్ చేసుకుని దొంగతనానికి వచ్చాడని..అడ్డొచ్చిన తన కూతుర్ని చంపేశాడని అన్నారు సహస్ర తండ్రి కృష్ణ. తన కూతుర్ని చంపేసినవాడికి బతికే హక్కు లేదు. హంతకుడు బాలుడు కాదు.. పెద్దవాడే అని చెబుతున్నారాయన. సహస్రను చంపిన వాడికి ఉరిశిక్ష వేయాలని డిమాండ్ చేశారు. అటు సహస్రను చంపిన బాలుడ్ని విడిచిపెట్టొద్దని డిమాండ్ చేశారు పెదనాన్న యాదయ్య. సహస్రలాగే బాలుడ్ని కూడా శిక్షించాలన్నారు. చిన్న వయసులో ఇంత క్రిమినల్ మైండ్ ఉందని.. రేపు బయటకు వస్తే మరో ఘోరం చేయరన్న గ్యారంటీ ఏంటని ప్రశ్నించారు. తమ బిడ్డలతో రోజూ ఆడుకుంటూ.. చివరకు సహస్ర పాలిట యముడిలా మారాడన్నారు యాదయ్య. బాలుడు కేవలం దొంగతనం కోసమే వచ్చాడని, సహస్ర అరిచిందనే చంపేశాడని చెబుతున్నారు.

# వైద్య ఆరోగ్యశాఖలో 1700 ఉద్యోగాలు




**హైదరాబాద్ :** లంగాణ ప్రభుత్వం ప్రభుత్వ ఆసుపత్రులలో వైద్య సేవల మెరుగుదల కోసం ఒక ముఖ్యమైన అడుగు వేసింది. వైద్యారోగ్య శాఖ పరిధిలోని తెలంగాణ వైద్య విధాన పరిషత్ (ఎఎఖ), ఆర్టీసీ ఆసుపత్రులలో మొత్తం 1,623 వైద్యుల పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసింది. ఇందులో టీవీవీపీ ఆసుపత్రుల్లో 1,616 సివిల్ అసిస్టెంట్ సర్జన్ పోస్టులు, ఆర్టీసీ ఆసుపత్రుల్లో ఏడు ఈ ప్రకటనను వైద్య ఆరోగ్య సేవల నియామక బోర్డు విడుదల చేసింది ఆన్‌లైన్ దరఖాస్తులు సెప్టెంబరు 8 నుంచి సెప్టెంబరు 22 వరకు అందుబాటులో ఉంటాయి. అభ్యర్థులు ఒకటి కంటే ఎక్కువ పోస్టులకు విడివిడిగా దరఖాస్తు చేసుకోవచ్చు. ఈ పోస్టులను మల్టీజోన్-1 (858), మల్టీజోన్-2 (765) పరిధిలో భర్తీ చేయనున్నారు. వివిధ స్పెషలిస్టుల పోస్టులు కూడా ఈ నోటిఫికేషన్‌లో భాగంగా ఉన్నాయి. ఈ నియామకాల ద్వారా ఎంపికైన వైద్యులు ప్రైవేటు ప్రాక్టీస్ చేయడానికి వీలు లేదని నోటిఫికేషన్‌లో స్పష్టంగా పేర్కొన్నారు. ఈ నియామకాలు పూర్తయితే ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉన్న తీవ్రమైన వైద్యుల కొరత తీరుతుంది. ప్రస్తుతం, టీవీవీపీ పరిధిలోని 178 ఆసుపత్రుల్లో మొత్తం 4,357 వైద్యుల పోస్టులు మంజూరైనప్పటికీ, కేవలం 1,369 మంది రెగ్యులర్, 565 మంది కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తున్నారు. ఈ తాజా నియామకాలతో పల్లె ప్రజలకు వైద్యసేవలు అందించే జిల్లా, ఏరియా ఆసుపత్రులు, సామాజిక ఆరోగ్య కేంద్రాలలో వైద్యుల లభ్యత గణనీయంగా పెరుగుతుంది. ప్రస్తుతం కాంట్రాక్టు విధానంలో పనిచేస్తున్న వైద్యులను ప్రోత్సహించడానికి.. వారికి 20 పాయింట్లు అదనంగా కలపనున్నారు. ఈ నిర్ణయం వారి సేవలను గుర్తించి, వారిని రెగ్యులర్ చేయడానికి ఒక అవకాశాన్ని కల్పిస్తుంది. పూర్తి సమాచారం కోసం అభ్యర్థులు మెడికల్ హెల్త్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డు అధికారిక వెబ్‌సైట్‌ను సందర్శించవచ్చు. ఈ నియామ కాలతో రాష్ట్రంలో ప్రభుత్వ ఆరోగ్య సేవలు మరింత బలోపే తం అవుతాయని ప్రభుత్వం ఆశాభావం వ్యక్తం చేసింది. ఇక రెవెన్యూ శాఖలో ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న నిరుద్యోగులకు కూడా శుభవార్త. ప్రభుత్వం ఈ శాఖలో మరిన్ని పోస్టులను మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నిర్ణయంతో రెవెన్యూ శాఖలో మొత్తం 217 కొత్త పోస్టుల భర్తీకి మార్గం సుగమమైంది. ఈ పోస్టులను డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ ద్వారా భర్తీ చేయనున్నారు. తెలంగాణలోని వివిధ శాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను గుర్తించి, వాటిని భర్తీ చేయడానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై నిరుద్యోగులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. చాలా కాలంగా నిలిచిపోయిన నియామక ప్రక్రియలు తిరిగి ప్రారంభం కావడం వారికి ఆశను కల్పిస్తోంది. తాజాగా మంజూరైన 217 పోస్టులు ఏడు జిల్లాల్లో ఉన్నాయి. ఈ పోస్టులకు సంబంధించి త్వరలోనే అధికారిక నోటిఫికేషన్ విడుదల కానుంది.

## నేడు తెలంగాణ మూవీ టీవీ డిజిటల్ ఆర్టిస్ట్ యూనియన్ పుష్కర మహోత్సవం




**ఖమ్మం (సూర్య ప్రతినిధి)** తెలంగాణ మూవీ టీవీ డిజిటల్ ఆర్టిస్ట్ యూనియన్ పుష్కర మహోత్సవం హైదరాబాద్ రవీంద్ర భారతి ఆడిటోరియంలో జరుగుతున్నదని విజయవంతం చేయాలని యూనియన్ మెంబర్ సాయి ప్రసాద్ పిలుపునిచ్చారు. నిన్న మీడియాతో ఆయన మాట్లాడుతూ తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో తెలంగాణ మూవీ టీవీ డిజిటల్ ఆర్టిస్ట్ యూనియన్ పుష్కర మహోత్సవం ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఆర్టిస్టులు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## అమావాస్యను పురస్కరించుకొని అన్నదానం

**గండిపేట్, : సూర్య ప్రతినిధి** అన్ని దానాల్లో కంటే అన్నదానం మిన్న అని



మార్కండేయనగర్ నవోదయ యూత్ అధ్యక్షులు కోట పవన్ అన్నారు. మైలార్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని మార్కండేయ నగర్ పోచమ్మ తల్లి దేవాలయం వద్ద ప్రతినెల అమావాస్య రోజు అన్నదాన వితరణ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి అమావాస్య రోజు అన్నదానం చేయడం సంతోషంగా ఉందని వివరించారు. అన్నదానం అంటేనే మనతో ఏ బంధం లేని నిరు పేదలను భగవంతునిగా భావించి చేసే మహత్కార్యమని, అన్నదానం జరిగే చోటకు భగవంతుడు పేదవారి రూపం దాల్చి వస్తాడని పురాణాలు చెపుతాయని ఆయన అన్నారు. ఇలాంటి కార్యక్రమాలను మరిన్ని చేపట్టాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గద్దె కృష్ణ, గద్దె యాదగిరి, శిరందాస్ నరేందర్, కోట శ్యామ్, కైరంకొండ శంకర్, బాస కృష్ణ, ఎస్. ప్రభాకర్, అవారి శంకర్, శేషిరాజ్, శివ, చిన్న, రాజు, లలీప్ యాదవ్, వెంకట్, వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## శంకరపట్నం కస్తూరిబా పాఠశాలలో 9 మంది విద్యార్థులపై ఎలుకల దాడి

**కరీంనగర్ :** నెల క్రితం సైదాపూర్ మహాత్మా జ్యోతిరావు పూలే సంక్షేమ వసతి గృహంలో విద్యార్థుల పై ఎలుకల దాడి ఘటన మరవక ముందే శంకరపట్నం కస్తూర్బా బాలికల విద్యాలయంలో తొమ్మిది మంది విద్యార్థులపై ఎలుకలు దాడి చేసి గాయపర్చడం కలకలం సృష్టిస్తుంది. కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం కస్తూర్బా బాలికల విద్యాలయం లో విద్యార్థినుల పై ఎలుకలు దాడి చేశాయి. ఒకే సారి తొమ్మిది మంది విద్యార్థినుల పై దాడి చేసి గాయపర్చాయి. దీంతో భయాందోళాలకు గురైన విద్యార్థినులు సంబంధిత ప్రిన్సిపాల్ కు సమాచారం అందించడంతో ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. విషయం తెలిసి స్థానిక ఏంఈఓ కస్తూర్బా బాలికల విద్యాలయానికి చేరుకొని విచారణ చేశారు. తొమ్మిదో తరగతి చదువుతున్న ఐదుగురు విద్యార్థుల పై ఎలుకలు దాడి చేసిన మాట వాస్తవమేనని వారికి చికిత్స అందించామని తెలిపారు. ఎలుకలు రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించామన్నారు. అయితే కస్తూర్బా పాఠశాల నుండి తొమ్మిది మంది విద్యార్థినులు ఎలుకలు కరిచాయని వచ్చారని వారికి చికిత్స అందించామని ఆసుపత్రి వైద్యులు తెలిపారు. బైట్ –

## హుజురాబాద్‌లో వీధి కుక్కలకు కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు...

**కుక్కల బెడదకు చెక్ పెట్టేలా అధికారుల చర్యలు**

**కరీంనగర్ :** కరీంనగర్ జిల్లాలో కుక్కల బెడదకు చెక్ పెట్టేలా హుజురాబాద్ మున్సిపల్ అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. వీధి కుక్కలను పట్టుకుని కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేస్తున్నారు. హుజురాబాద్ మునిసిపల్ పరిధిలో ఇటీవల కుక్కలు హల్చల్ చేస్తున్నాయి. కోతులతో పాటు కుక్కలు దాడి చేసి గాయపరుస్తుండడంతో వాటిని పట్టుకొని కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేసే పనిలో మున్సిపల్ అధికారులు నిమగ్నమయ్యారు. కుక్కలను పట్టుకోవడానికి యు పి నుండి ప్రత్యేక టీమ్ ను రంగం లో దించారు. పట్టణంలో పలు విధుల్లో తిరుగుతూ వలల సహాయంతో వాటిని పట్టుకొని ఎనిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్ కు తరలించారు. వాటిని ఒక రోజు అబ్జర్వేషన్ లో పెట్టి అనంతరం స్టెరిలెజేషన్ తరువాత వ్యాక్సిన్ ఇచ్చి తిరిగి అదే ప్రదేశం లో వదిలి పెడతామని అధికారులు తెలిపారు.

## వైన్స్ టెండర్లలో అరెకటికలకు ప్రభుత్వం 30శాతం ప్రత్యేక రిజర్వేషన్ కల్పించాలి

**మంత్రి జూపల్లి కృష్ణ రావును కలిసి వినతి పత్రం సమర్పించిన అరెకటిక అభివృద్ధి సంఘం ప్రతినిధులు**

**హైదరాబాద్ :** మటన్ వృత్తి– సారా వృత్తి జన్మత: ఐన అరెకటికలకు ప్రభుత్వం వైన్స్ టెండర్లలో 30శాతం ప్రత్యేక రిజర్వేషన్ కల్పించాలని అరెకటిక అభివృద్ధి సంఘం డిమాండ్ చేసింది. ఈ మేరకు శనివారం సచివాలయం లో సంఘం ప్రతినిధులు రాష్ట్ర ఎక్సైజ్ శాఖా మంత్రి జూపల్లి కృష్ణ రావును కలిసి వినతి పత్రం సమర్పించారు. అనంతరం అరెకటిక అభివృద్ధి సంఘం రాష్ట్ర అద్యక్షులు భూంపల్లి అశోక్ దాదా, ఉపాధ్యక్షులు జి రమేష్, కె.వెంకటేశ్వర్ , ఎం నాగ శేషు జాయింట్ సెక్రెటరీ జె.శ్రీనివాస్, ట్రెజరర్ కేడి దినేష్, కేడి గోపాల్ జి, మొదలగు వారితో కలిసి మాట్లాడారు. మాదే అయినా మాకు గత ప్రభుత్వం 2021 సం.లో నూతన ఎక్సైజ్ పాలసీలో సైతం అన్యాయం చేసింది. అప్పటి ఎక్సైజ్శాఖామంత్రి గౌజ్లకు 15%, ఎస్సీలకు 10%, ఎస్టీలకు 5% ఏ మాత్రం సంబంధంలేని వీరికి కట్టబెట్టిండు. మాకు న్యాయం చేయండని అనేక ఉద్యమాలు చేసినా, మెమోరాండాలు ఇచ్చినా మా అరె కటికలకు న్యాయం జరుగలేదు. ఏ ఒక్కటి ఇవ్వలేదు. మా సుటన్ వృత్తిపై 9 మేకల మండీలపై ప్రతియేటా ప్రభుత్వానికి కోట్లాది రూపాయల ఆదాయం వస్తుంది. యాభైకి పైగా ఉన్న అంగళ్ళపై కోట్లాది రూ.ల ఆదాయం వస్తుంది. ప్రభుత్వ ఖజానాకు ప్రత్యక్షంగా పరోక్షంగా మా కులవృత్తి ఆర్థిక వనరులుగా ఉపయోగపడుతుంది. అయినా ఈ 79 సం.రాల కాలంలో మా కులానికి ప్రత్యేక కార్పోరేషన్ ఏ ప్రభుత్వం ఇవ్వలేదు. మమ్మల్ని పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేసారు. మా అరెకటికలకు ప్రభుత్వం వెంటనే రూ.500 కోట్లతో ప్రత్యేక కార్పోరేషన్ ఏర్పాటు చేయాలని,.(3) ప్రభుత్వం బిసి–డి నుండి బిసి ఎ హోదా కల్పిస్తూ జి.ఓ. తేవాలని,.(4) ప్రభుత్వం రాష్ట్రంలోని మేకల మండిలను ఆధునికరించి అరెకటికలకు అప్పగించాలని,.(5) ఇంటిగ్రేటెడ్ మటన్ మార్కెట్లలో అరెకటికలకు పూర్తి హక్కు కల్పిస్తూ జీవో తేవాలని,.(6) మేకలు తేవడానికిపోయి వస్తున్న ఆరె కటికలకు యాక్సిడెంటల్ ఇన్సూరెన్స్ రూ.25 లక్షలు వర్తింపచేస్తూ ప్రత్యేక జిఓ తీసుకురావాలని డిమాండ్ చేసారు..

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G.
Owned by Makam Gangadhar and Printed at Ratna Graphics, H.No. 2-3-703/7, Thirumala Nagar Colony, Opp: Amberpet Police Line, Hyderabad - 500 013T.G.
H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. TGTEL/2025/A0121.